RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 04 సెప్టెంబర్ 2025 గురువారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:80

# ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు

# ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు..

**సమర్థుడనే.. పొంగులేటికి ఆ రెండు శాఖలిచ్చా: సీఎం రేవంత్ రెడ్డి.. దామరచర్ల: హనుమాన్ గుడి లేని ఊరు ఉండొచ్చు.. గానీ, ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు ఉండదని సీఎం ఎ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దామచర్ల బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఖమ్మం జిల్లా చైతన్యానికి మారుపేరు

ఇది ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సమావేశం కాదు..

పేదల గూడెంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం సందర్భంగా ఏర్పాటు చేసుకున్న సభ

ఆనాడు పేదవాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు ఇందిరాగాంధీ రోటీ, కప్డా ఔర్ మకాన్ నినాదం తీసుకున్నారు

వైఎస్ హయాంలో పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చారు

పదేళ్లలో 25 లక్షల ఇండ్లు ఇచ్చిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిది

హనుమాండ్ల గుడి లేని గూడెం, గ్రామం ఉందేమో కానీ ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవు

ఎన్నికల సమయంలో ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చాం

ఇందిరమ్మ రాజ్యంలో ఆ హామీని నెరవేరుస్తున్నాం

పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని గృహ నిర్మాణ శాఖ బాధ్యత పొంగులేటి శ్రీనన్నకు ఇచ్చాం

సరిగ్గా పని చేసే మంత్రి ఉండాలని ఆయనకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలు అప్పగించాం

నా అంచనా తప్పలేదు.. ఆయన శాఖలను సమర్థవంతంగా నిర్వహించారు

ధరణిని బొందపెట్టి భూభారతిని తెచ్చినా.. పేదోడి సొంతింటి కలను నిజం చేసినా సమర్థవంతంగా చేశారు

పేదోడి సొంతింటి కలను నిజం చేయడంకంటే సంతోషం మాకు ఇంకేం ఉంటుంది

పేదరికం మాకు ఎక్స్ కర్షన్ కాదు.. అది మా జీవన విధానం

పేదరికాన్ని పారద్రోలడమే మా ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం

పేదోళ్ల గుండెల్లో ఇందిరమ్మ స్థానం సంపాదించుకున్నారు

రేషన్ కార్డులు ఇచ్చాం.. రేషన్ షాపుల్లో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం

మాకు రేషన్ కార్డులు ఇచ్చే పని ఉంది.. ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పని ఉంది.. సన్న బియ్యం ఇచ్చే పని ఉంది.

మన తలరాతను మార్చేది విద్య ఒక్కటే..

విద్య మాత్రమే మన జీవితాలను బాగుచేస్తుంది

20 వేల కోట్లు పాఠశాలల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నాం

100 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం

ప్రతీ నియోజకవర్గంలో ఒక ఏటీసీ ఏర్పాటు చేసే బాధ్యత నాది

చదువుకోండి.. చదువుకు ఏం కావాలో నన్ను అడగండి

ఎవరో సాయం చేయాలని ఎదురుచూసే స్థాయి నుంచి ఒకరికి సహాయం చేసే స్థాయికి ఎదగాలి

ఆ స్థాయికి ఎదగాలంటే చదువుకోవాలి

కీలక శాఖలన్నీ ఖమ్మం జిల్లాలోనే ఉన్నాయి

ఖమ్మం జిల్లా ప్రాధాన్యత ఎప్పుడూ తగ్గదు

పదేళ్లు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఉంటుంది..

పేదోడి సొంతింటి కలను నిజం చేస్తుంది

## రేపు కేసీఆర్, కేటీఆర్‌కూ నా పరిస్థితే హరీష్‌దే కుట్ర: కవిత



హైదరాబాద్ హరీష్ రావు కుట్రలో భాగంగానే తనను పార్టీ నుంచి బయటకు పంపేలా చేశారని కేసీఆర్ కుమార్తె కవిత ఆరోపించారు. తనను పార్టీ నుంచి సస్పెండ్ చేయడంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ రావును పూర్తి స్థాయిలో టార్గెట్ చేశారు. రేపు కేసీఆర్,కేటీఆర్ లను కూడా తన లాగే పార్టీ నుంచి బయటకు పంపుతారని.. పార్టీని హరీష్ రావు హస్తగతం చేసుకుంటారని కవిత జోస్యం చెప్పారు.కాళేశ్వరం విషయంలో హరీష్ భారీ స్కాం చేశారని, ఆ డబ్బులతో ఎమ్మెల్యే అభ్యర్థులకూ ఫండింగ్ చేశారని అన్నారు. కేటీఆర్ ను ఓడించడానికి హరీష్ రావు సిరిసిల్లకు "అరవై లక్షల" రూపాయలు పంపించాడన్నారు. ప్రభుత్వం మారిన తర్వాత రేవంత్, హరీష్ రావు ఒకే ఫ్లైట్‌లో వెళ్లారో లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ కు, హరీష్ రావు పూర్తి స్థాయిలో సరెండర్ అయ్యారని, హాస్టళ్లకు హరీష్ రావు డెయిరీ నుంచి పాలు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. అందరిపై కేసులు పెడుతూంటే..ఒక్క హరీష్ పైనే ఎందుకు చిన్న కేసు కూడా పెట్టలేదని కవిత ప్రశ్నించారు.కేసీఆర్ వెంట..హరీష్ మొదటినుంచి లేరన్నారు. టీడీపీకి, డిప్యూటీ స్పీకర్ పదవికి కేసీఆర్ రాజీనామా చేస్తూంటే హరీష్ ఆపారని ఆరోపించారు. పార్టీ పరిస్థితి బాగోలేనప్పుడు హరీష్ రావు. వైఎస్ ను కూడా కలిశారన్నారు. ఆయన ట్రబుల్ షూటర్ కాదని, డబుల్ షూటర్ అని ఆరోపించారు.కేసీఆర్, కేటీఆర్‌లకు హాని కలిగించే పనులు తాను చేయబోనని స్పష్టం చేశారు. ఎంతో నష్టం జరుగుతున్నా హరీష్ , సంతోష్‌లను ఎందుకు ప్రోత్సహిస్తున్నారన్నదే తన ఆవేదన అని చెప్పారు. సంతోష్ రావు వల్ల రామన్నకు చెడ్డపేరు వచ్చిందన్నారు. బంగారు తెలంగాణ అంటే హరీష్,సంతోష్ ఇంట్లో బంగారం ఉంటే..బంగారు తెలంగాణ అవుతుందా అని ప్రశ్నించారు. ఏ పని అయినా చెడగొట్టడానికే సంతోష్ రావు ఉంటారన్నారు. సంతోష్ రావు మోకిలాలో 750 కోట్ల ప్రాజెక్టును చేపట్టారన్నారు. గ్రీన్ ఇండియా పేరుతో నకిలీ కార్యక్రమం పెట్టి ఫారెస్ట్ ను కొట్టేయాలని కుట్ర చేశారన్నారు.

# పేదల కలలకు గృహాల శుభారంభం

**బెండలపాడు గిరిజన గ్రామంలో చారిత్రక ఘట్టం**

**పల్లె వీధుల్లో పండుగ వాతావరణం**

**గృహలక్ష్ముల కన్నీళ్లలో ఆనంద ప్రతిబింబం**





**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి సెప్టెంబర్ 3 (ప్రజాబలం)** చంద్రుగొండ బెండలపాడు గిరిజన గ్రామం బుధవారం చారిత్రక ఘట్టానికి వేదికైంది. పల్లె వీధుల్లో మంగళవాయుల స్వరాలు మార్మోగాయి. గృహలక్ష్ముల కన్నీళ్లలో చిరునవ్వులు మెరిశాయి. పిల్లల చేతుల్లో పూలదండలు ఊగిపోతూ, గడచిన దశాబ్దాలుగా ఎదురుచూసిన కలలు నేడు సాకారం అయ్యాయి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తలుపులు తెరిచి పేదల గృహప్రవేశం చేయించడంతో బెండలపాడు పల్లె అంతా పండుగ వాతావరణంలో తేలిపోయింది. ఒక గుడిసె నుంచి గౌరవ గడప దాకా సాగిన ఈ ప్రయాణం పేదవాడి ఆత్మగౌరవానికి కొత్త రూపం ఇచ్చింది.

## పేదల ఆనందమే నిజమైన గెలుపు పొంగులేటి

ఈ గృహప్రవేశాల వేడుకను పర్యవేక్షించిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇది కేవలం గృహప్రవేశం కాదు. ఇది పేదవాడి గెలుపు. కులం, మతం, రాజకీయాలు అనే తేడా లేకుండా ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరేలా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారు. ఇదే ఇందిరమ్మ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని అన్నారు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం గృహనిర్మాణ శాఖను నిర్వీర్యం చేసి పేదల కలలకు దెబ్బతీసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం వచ్చాక మళ్లీ ఆ శాఖను బలోపేతం చేసి లక్షలాది పేదలకు సొంతింటి కలను నిజం చేస్తున్నాం అని తెలిపారు ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాటకు ఈ ఇళ్లే సాక్ష్యమని మంత్రి పేర్కొన్నారు ఒక పేదవాడికి ఆత్మగౌరవం, భరోసా భద్రత ఇవ్వడమే మా ధ్యేయం. పది సంవత్సరాలు పాలించిన వారు ఇళ్లు ఇవ్వలేకపోయారు. కానీ మనం ఇచ్చిన మాట నిలబెట్టి ఇళ్లు కట్టిస్తున్నాం. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం 23 లక్షల ఇళ్లు ఇచ్చిన ఘనత సాధించింది. ఇదే మా చరిత్ర. ఇక ముందూ పేదలకు మరింత పెద్ద స్థాయిలో గృహాలు అందజేస్తాం అని స్పష్టం చేశారు నల్గొండలో 90 ఏళ్ల వృద్ధురాలికి ఇల్లు ఇస్తానని కేసీఆర్ ఇచ్చిన మాట నిలబడలేదు. అదే ఊరికి మన సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలపై 119 ఇళ్లు ఇచ్చాం. ఆ వృద్ధురాలికీ సొంతింటి గడప దాటే అదృష్టం కలిగింది. తన సొంత ఊరైన చింతమడకకే ఇల్లు ఇవ్వని మాజీ ముఖ్యమంత్రి ఉన్నాడు కానీ మన ప్రభుత్వం అక్కడ కూడా పేదలకు ఇళ్లు కట్టించింది అని వ్యాఖ్యానించా

# నేను నాయకుడిని.. ఉంటే ముందుంటా...

# నా వాళ్లకు తోడుగా ఉంటా

**మహబూబ్ నగర్ జిల్లా వేములలో SGD-కార్నింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొత్త యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**




వార్తా 2 లో

# ప్రజాబలం

## 04 సెప్టెంబర్ 2025 గురువారం

## హెూం వర్క్‌కు ఏఐ ఉపయోగించడం మంచిదేనా?

నేటి డిజిటల్ యుగంలో కృత్రిమ మేధస్సు అనేది ప్రతి రంగంలో విప్లవం సృష్టిస్తోంది. పాఠశాలలు, కళాశాలలు కూడా దీనికి మినహాయింపు కావు. గణితం సమస్యల పరిష్కారం నుండి వ్యాస రచన వరకు, అనువాదం నుండి ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్ డిజైన్ వరకు ఏఐ విద్యార్థుల రోజువారీ విద్యా కార్యకలాపాల్లో భాగమవుతుంది. ఈ క్రమంలోనే ఒక పెద్ద ప్రశ్న ముందుకు వస్తోంది 'విద్యార్థులు హెూం వర్క్ చేయడానికి ఏఐ వాడటం మంచిదేనా?' ఈ ప్రశ్నకు సమాధానం చెప్పేముందు. దీని వెనుక అనేక కోణాలు ఉన్నాయి అవి విద్యా ప్రయోజనాలు, నైతిక అంశాలు, భవిష్యత్‌లో నైపుణ్యాలపై ప్రభావం, టెక్నాలజీ పట్ల ఆధారపడే మానసికత. హెూం వర్క్ చేయడానికి సమయాన్ని ఆదా చేయడం కోసం ఉపయోగించుకోవచ్చు. సాధారణంగా విద్యార్థులు పాఠశాల నుండి వచ్చి హెూం వర్క్ చేయడానికి చాలా సమయం కేటాయించాల్సి ఉంటుంది. దీనికి ఏఐ సహాయం తీసుకుంటే, క్లిష్టమైన ప్రశ్నలకు సైతం త్వరగా సమాధానాలు లభిస్తాయి. ఉదాహరణకు, గణిత సమస్యల కోసం ్రాప్ట్రశేశీఝష్ట్ర, భాషా అనువాదం కోసం +శీశీస్త్రశ్రీవ ్తీఖఅంశ్రీఝవ, వ్యాసరచన కోసం %జష్ట్రఝ+ఉ% వంటివి సమయాన్ని బాగా ఆదా చేస్తాయి. ఇది ముఖ్యంగా సులభంగా అర్థం చేసుకోవడంలో ఉపయోగపడుతుంది. ఉదాహరణకు క్లాస్‌లో ప్రతీ విద్యార్థి నేర్చుకునే విధానం వేరువేరుగా ఉంటుంది. కొంతమంది విద్యార్థులు క్లాస్‌లో బోధించిన పాఠాన్ని ఒకసారిగా అర్థం చేసుకోలేరు. అదే క్లాస్‌కు ఏఐ టూల్ యూజ్ చేస్తే అది స్టెప్ బై స్టెప్ వివరణ ఇస్తే, వారిలో కాన్సెప్ట్‌పై అవగాహన పెరుగుతుంది. అలాగే ఏఐ ద్వారా ఆలోచనలను సేకరించడం, కొత్త పద్ధతులను తెలుసుకోవడం, వివిధ రకాలుగా సమాధానం ఇవ్వడం విద్యార్థుల సృజనాత్మకతను పెంచుతుంది. హెూం వర్క్ చేయడానికి ఏఐపై ఆధారపడితే ఇది అలవాటుగా మారుతూ ఎప్పుడూ ఏఐ సహాయం లేకుండా హెూం వర్క్ చేయలేరు. విద్యార్థులు స్వతంత్రంగా ఆలోచించే సామర్థ్యాన్ని కోల్పోవచ్చు. ఇది వారి మానసిక బలహీనతకు దారి తీస్తుంది. అలాగే ఇది విద్యార్థి నిజాయితీని దెబ్బతీస్తుంది. ఇది భవిష్యత్‌లో నకలు చేసే అలవాటు పెరగడానికి కారణమవుతుంది. ఇక అతిగా దీనిపై ఆధారపడితే స్వయంగా నేర్చుకునే అవకాశం కోల్పోతారు. సాధారణంగా హెూం వర్క్ ఉద్దేశం క్లాస్‌లో నేర్చుకున్న పాఠాన్ని తిరిగి గుర్తు చేసుకోవడం. కానీ అలా గుర్తుచేసుకోకుండా ఏఐనే అన్ని సమాధానాలు ఇస్తే, ఆత్మపరనం తగ్గిపోతుంది. ఇక ఏఐ సమాధానం ఎల్లప్పుడూ వందశాతం సరిగా ఉండదు. అది తప్పు సమాధానాలు ఇచ్చే అవకాశమూ ఉంది. దీనివల్ల విద్యార్థులు తప్పుడు జ్ఞానం పొందే ప్రమాదం ఉంటుంది. అలాగని ఏఐ వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం సరికాదు, అలాగే నియంత్రణ లేకుండా వాడనివ్వడం కూడా మంచిది కాదు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కొన్ని మార్గదర్శకాలు పాటిస్తే, ఏఐ ఒక మంచి సహాయకుడిగా మారుతుంది. ఇది విద్యార్థుల ఆలోచనలకు మార్గదర్శనం చేయాలి కానీ వారి బదులు ఆలోచించకూడదు. ఏఐను పుస్తకాల మాదిరిగా ఉపయోగించాలి. అదనపు వివరణ, సమాచారం కోసం మాత్రమే వాడుకోవాలి. అలాగే హెూం వర్క్ విషయంలోనూ కొంత భాగం మాత్రమే ఏఐ సహాయం తీసుకుని చేయాలి. మిగతా భాగం విద్యార్థి స్వయంగా చేయాలి. ఏఐ ఇచ్చిన సమాధానాలను క్రాస్–చెక్ చేయడం నేర్పాలి. అలా చేస్తే తప్పు సమాచారం వల్ల నష్టమవదు. ఏఐ ఇచ్చిన సమాధానం కంటే, సమాధానానికి దారి తీసే విధానంపై దృష్టి పెట్టాలి. ఏఐ గురువు కాదు, సహాయకుడు మాత్రమే. ప్రతీరంగంలో ఏఐ వినియోగం పెరుగుతున్న నేపథ్యం లో మన విద్యా విధానం కూడా కొన్ని మార్పులు స్వీకరించాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఏఐ ఎలా పనిచేస్తుందో, దాని పరిమితులు ఏంటో బోధించా లి. కేవలం జ్ఞాపకం ఆధారిత ప్రశ్నల బదులు, విశ్లేషణ, విమర్శనాత్మక ఆలోచన అవసరమయ్యే ప్రశ్నలు ఇవ్వాలి. విద్యార్థులు నిజంగా అర్థం చేసుకున్నారో లేదో తెలుసుకోవడానికి మౌఖిక పరీక్షలు, ప్రాక్టికల్ ప్రాజెక్టులు ఉండాలి. ఏఐను నియంత్రణలో, సరైన ఉద్దేశంతో వాడితేనే అది సమయాన్ని ఆదా చేయగలదు, అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచగలదు. అందువల్ల, ఏఐ వాడకం విషయంలో 'సరియైన మోతాదు – సరియైన విధానం' అనే సూత్రం పాటించాలి. ఇదే ఈ కాలంలో ప్రతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రులు గుర్తుంచుకోవలసిన విషయం.

## నేను నాయకుడిని.. ఉంటే ముందుంటా... నా వాళ్లకు తోడుగా ఉంటా



మహబూబ్ నగర్ జిల్లా వేములలో SGD–కార్నింగ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కొత్త యూనిట్ ప్రారంభోత్స కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లా నూతన పరిశ్రమలకు వేదిక కాబోతోంది

రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలకు మహబూబ్ నగర్ జిల్లా వేదిక కాబోతున్నందుకు సంతోషంగా ఉంది

పాలమూరు జిల్లా ఒకనాడు వలసలకు మారుపేరు.

ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ఈ జిల్లా ప్రజలకు అందుబాటులో లేకపోవడం వల్లే ఆ పరిస్థితి ఏర్పడింది

ఉమ్మడి రాష్ట్రంలో మొదలు పెట్టిన పాలమూరు రంగారెడ్డి, జూరాల, నెట్టెంపాడు వంటి ఏవీ సంపూర్ణంగా పూర్తి కాలేదు

ఆనాడు సోనియాగాంధీ గారు పాలమూరు యూనివర్సిటీని మంజూరు చేసినా.. పేరుకే అది యూనివర్సిటీ.. కానీ అది పీజీ కాలేజీగానే మిగిలిపోయింది

ఎడ్యుకేషన్, ఇరిగేషన్, ఎంప్లాయిమెంట్ లో మన జిల్లాను అభివృద్ధి చేసుకోకపోతే శాశ్వతంగా జిల్లాకు తీరని అన్యాయం జరుగుతుంది.

అందుకే ఇంజనీరింగ్, లా కాలేజీ, డిగ్రీ కాలేజీలతో పాటు ట్రిపుల్ ఐటీని జిల్లాకు మంజూరు చేశాం

రూ. 2800 కోట్లతో ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాం

విద్య ఒక్కటే మన తలరాతలు మారుస్తుంది

వలసలు వెళ్లే పాలమూరు బిడ్డలు ఆ వలసల బారి నుంచి బయటపడాలంటే చదువొక్కటే మార్గం

పాలమూరు జిల్లా నుంచి ఇంజనీర్లు, డాక్టర్లే కాదు, %ఐూ% లు ఐపీఎస్ లు గా ఎదిగి రాష్ట్రానికే కాదు దేశానికి సేవలందించేలా ఎదగాలి..

ఎదగాలంటే.. మీరు చదవాలి

చదవాలంటే మీకు వసతులు ఉండాలి

ఆ వసతులు అందించే బాధ్యత పాలమూరు బిడ్డగా నేను తీసుకుంటా

చదువు కోసం ఎక్కడ ఏది కావాలన్నా ఇవ్వడానికినేను సిద్ధంగా ఉన్నా

పాలమూరు ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా నిధులు అందించి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం

ఉదండాపూర్ ప్రాజెక్టును పూర్తి చేయాలని మేం ప్రయంత్నిస్తుంటే%ూ

గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసులు వేసి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు

భూసేకరణ విషయంలో రైతులతో మాట్లాడి ఒప్పించి మంచి పరిహారం అందించాలని అధికారులకు సూచిస్తున్నా

గతంలో నాయకత్వ నిర్లక్ష్యం వల్లే ఇప్పటికీ ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రాజక్టులు పూర్తి కాలేదు

ఇప్పుడు ఆ పరిస్థితి లేదు

అన్ని అడ్డంకులను అధిగమించి అసంపూర్తిగా ఉన్న పాలమూరు ప్రాజెక్టులను పూర్తి చేసుకుందాం.

ఎడ్యుకేషన్, ఇరిగేషన్ ఈ రెండే పాలమూరు జిల్లా రూపురేఖలు మారుస్తాయి.

ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో 14 ఏటీసీలను ఏర్పాటు చేసే బాధ్యత మా ప్రభుత్వానిది

భవిష్యత్ లో మన అభివృద్ధిని, సాగునీటి ప్రాజెక్టులను చూపించేందుకు విదేశాల నుంచి పర్యాటకులు వచ్చేలా జిల్లాను అభివృద్ధి చేసుకోవాలి



కుర్చీలో కూర్చుంది మీ పాలమూరు బిడ్డ.. ఏదైనా మొదటి ముద్ద మీకే పెడతా

ఇది నా బాధ్యత, నైతిక ధర్మం

ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

రాజకీయ కారణాలతో అభివృద్ధిని అడ్డుకుంటే మనకు మనమే మరణ శాసనం రాసుకున్నవాళ్లం అవుతాం

పార్టీని బతకనివ్వమని, శాసనసభ్యులు కాకుండా అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారు

ఇవాళ వాళ్ళేతన్నుకుని చస్తున్నారు.. ఒకరినొకరు కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు

ఎవరూ అక్కర్లేదు వాళ్లను వాళ్ళే పొడుచుకుంటారు

అవినీతి సొమ్ము పంపకాల్లో తేడా వచ్చి కుటుంబంలో తగాదాలు పెట్టుకుంటున్నారు

కడుపులో కత్తులు పెట్టుకుని కౌగిలించుకుంటున్నారు

పాపం ఊరికే పోదు.. ఆ పాపాలు వెంటాడుతూనే ఉంటాయి.. ఖచ్చితంగా అనుభవించాల్సిందే

ఒకరివెనక ఒకరు ఉన్నారని కొందరు మాట్లాడుతున్నారు

అంత చెత్తగాళ్ళ వెనక నేనెందుకు ఉంటాను

నేను నాయకుడిని.. ఉంటే ముందుంటా%ూ% నా వాళ్లకు తోడుగా ఉంటా

వాళ్ళ కుటుంబంలో వాళ్లు వాళ్లు కత్తులతో పొడుచుకుని హరీష్, సంతోష్ వెనక రేవంత్ రెడ్డి ఉన్నారని ఒకరంటే%ూ

లేదు లేదు కవిత వెనకాల రేవంత్ రెడ్డి ఉన్నారని ఇంకొకరంటున్నారు

మీరంతా దిక్కుమాలినవారని తెలంగాణ ప్రజలు బండకేసి కొట్టారు..

అన్నం తినేవారు ఎవరైనా మీ వెనక ఉంటారా?

దయచేసి మీ కుటుంబ పంచాయతీలనో%ూ% మీ కుల పంచాయతీలోనో.. మమ్మల్ని లాగకండి

మాకు ఎలాంటి ఆసక్తి లేదు

మిమ్మల్ని ఎప్పుడో ప్రజలు తిరస్కరించారు

కాలం చెల్లిన నోటు లాంటిది ఆ పార్టీ.. కాలగర్భంలో కలిసిపోతుంది

ప్రకృతి ఉంటుంది.. ప్రకృతి శిక్షిస్తుంది

## విధుల్లో చేరిన లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాహుల్ బొజ్జా లను మర్యాద పూర్వకంగా కలసిన సింగ్




తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా నియమితులైన లెఫ్టినెంట్ జెనరల్ కల్నల్ హార్పల్ సింగ్ సోమవారం విధుల్లో చేరారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసేందుకు రూపొందించిన ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ నిమిత్తం సోమవారం రోజు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

అంతకు ముందు లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో పాటు రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి అదిత్యా దాస్ నాథ్,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్ లతో పాటు ఇ. ఎన్.సి లు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబు లను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు.

సివిల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడైన లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ టన్నెల్ నిర్మాణ రంగంలో అపార అనుభవం గడించిన దృష్ట్యా ఆయనను ఈ శాఖలో నియమించిన విషయం విదితమే.

ముఖ్యంగా మూడు లక్షల ఎకరాలకు సాగు నీటితో పాటు ఫ్లోరోసిస్ బారిన పడిన నల్లగొండ జిల్లా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఉద్దేశించ బడిన ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకంలో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ అనుభవాన్ని వినియోగించుకునేందుకు వీలుగా ఈ నియామకం చేపట్టారు.

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఎస్.ఎల్.బి.సి పనులు పూర్తి చేసి త్వరితగతిన పూర్తి చేయాలని నియమించిన నేపద్యంలో ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకీ తెనుంది.

ఈ క్రమంలోనే సొరంగ మార్గం తవ్వకాలలో అపార అనుభవం గడించిన హార్పల్ సింగ్ సేవలు వినియోగించుకోనుంది

## సకల సౌకర్యాలతో మహా మేడారం జాతర మంత్రి సీతక్క

### జాతర సమయానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తాం
### మేడారం మాస్టర్ ప్లాన్ అమలు భక్తుల సౌలభ్యం ప్రధాన లక్ష్యం
### సమ్మక్క సారలమ్మల త్యాగ ఔన్నత్యానికి తగిన వేడుకగా మహా జాతర



సచివాలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర నిర్వహణ, ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ పై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయార్, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర ఉన్నతాధికారులు, పలు విభాగాల ఇంజనీర్లు హాజరయ్యారు.

సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణం నూతన డిజైన్‌ను మంత్రులు పరిశీలించారు. డిజైన్‌లో అవసరమైన మార్పులపై చర్చించి, తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేయాలని, మహా జాతర ప్రారంభానికి ముందుగానే అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పూజారుల అభిప్రాయం మేరకు ఆధునికరణ పనులు చేపట్టాలని సూచించిన ఆమె, భక్తుల దర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల గద్దెలను ఒకే వరుసలో అమర్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. భక్తులు సౌకర్యంగా దర్శించుకునేలా గద్దెల ఎత్తును పెంచాలన్న పూజారుల అభ్యర్థనను కూడా పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాలని సూచించిన మంత్రి సీతక్క, జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించనున్నట్లు ప్రకటించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా మేడారం పరిసరాలను తీర్చిదిద్దుతున్నామని, మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా జాతరకు 150 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో అదనపు నిధులు కూడా కేటాయిస్తామని తెలిపారు.జాతర నిర్వహణ ఏర్పాట్లు, మాస్టర్ ప్లాన్ రూపకల్పనను ముఖ్యమంత్రికి నివేదించి, వారి ఆమోదం తర్వాత పనులు వేగవంతం చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ముందుకు వెళ్తామని, మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారులను భాగస్వామ్యం చేస్తామని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మల త్యాగం, ఔన్నత్యం మరింత చాటి చెప్పేలా ఆలయ ప్రాంగణం రూపకల్పన జరుగుతోందని తెలిపారు. మేడారం ఆలయం తో పాటు, ఆ పరిసర ప్రాంతాల్లోని అన్ని దేవాలయాలను అలంకరించాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం ద్వారా భక్తులందరికీ సౌకర్యవంతమైన వాతావరణంలో మహా మేడారం జాతరను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రులు స్పష్టం చేశారు

# అఫ్ఘాన్ భూకంపం.. మానవ నిర్మిత విధ్వంసం!

అఫ్ఘనిస్తాన్, గత వైభవానికి, ప్రస్తుత విషాదానికి ఒక నిలువుటద్దం. ఒకప్పుడు గొప్ప నాగరికతలు వర్ధిల్లిన ఈ భూమి, గడచిన నాలుగు దశాబ్దాలుగా నిరంతర యుద్ధాలు, అంతర్గత కలహాలు, మానవతా సంక్షోభాల కబంధ హస్తాల్లో చిక్కుకుంది. ఈ మానవ నిర్మిత విలయానికి ప్రకృతి ఆగ్రహం తోడైనప్పుడు, అది ఒక భయంకరమైన విషాదానికి దారితీస్తున్నది. ఆగస్టు 31న అఫ్ఘనిస్తాన్‌లో సంభవించిన భూకంపం 800 మందికి పైగా అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంది. ఇది కేవలం ఒక ప్రకృతి వైపరీత్యం కాదు, మానవ వైఫల్యం, రాజకీయ నిర్లక్ష్యం, అంతర్జాతీయ సమాజ నిశ్శబ్ద వైఖరి కలగలిసి సృష్టించిన ఒక భయంకరమైన విషాదం.భూకంపాలు అన్ని దేశాల్లోనూ సంభవిస్తాయి. కానీ అవి కలిగించే విధ్వంసం ఆయా దేశాల భౌగోళిక మానవ నిర్మిత పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. అఫ్ఘనిస్తాన్ భూకంపాలకు నిలయంగా ఉండటానికి ప్రధాన కారణం దాని అసాధారణ భౌగోళిక స్థానం. ఈ దేశం ప్రపంచం లోనే అత్యంత క్రియాశీలక టెక్టోనిక్ ప్రాంతాల్లో ఒకటైన భారత యురేషియన్ టెక్టోనిక్ ప్లేట్ల మధ్య ఉంది. ఈ ప్లేట్లు నిరంతరం ఒకదానితో ఒకటి రాపిడికి గురవుతూ, భూమి లోపల తీవ్రమైన ఒత్తిడిని సృష్టిస్తున్నాయి. ఈఒత్తిడి ఒక్కసారిగా విడుదలైనప్పుడు, భూకంపాలు సంభవిస్తాయి. ఇది ఒక శాశ్వత భౌగోళిక సత్యం. అయితే పక్టికాలో సంభవించిన భూకంప ప్రత్యేకత దాని తీవ్రత కాదు, దాని 'షాల్లో ఫోకస్'. భూకంపం భూమి ఉపరితలం నుంచి కేవలం 8-10 కిలోమీటర్ల లోతులో సంభవించడం వల్ల, దానిశక్తి అత్యంత తీవ్రంగా ఉపరితలంపై వ్యాపించింది. లోతైన భూకంపమైతే, దాని శక్తి భూమి లోపల కొన్ని వందల కిలోమీటర్ల వరకు విస్తరించి, ఉపరితలంపై తీవ్రత తగ్గుతుంది. కానీ ఇప్పుడు సంభవించిన భూకంప ఫోకస్ తక్కువ లోతులో ఉండటం వల్ల విధ్వంసం అనూహ్యంగా పెరిగింది. ఇది కేవలం ప్రకృతి ఆగ్రహం మాత్రమే కాదు, మానవత్వపు నిస్సహాయతను కూడా వెల్లడించింది.భూకంపాలు తరచుగా వచ్చే జపాన్, చిలీ, టర్కీ వంటి దేశాలు కూడా ఒకప్పుడు భారీ నష్టాలను ఎదుర్కొన్నాయి. కానీ ఆ దేశాలు గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, కఠినమైన భవన నిర్మాణ నియమా వళిని అమలు చేశాయి. సాధారణ గృహాలు కూడా భూకంపాల ఒత్తిడిని తట్టుకునేలా నిర్మించబడతాయి. కానీ అఫ్ఘనిస్తాన్‌లో పరిస్థితి దీనికి పూర్తిగా భిన్నం. గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్లు సాధారణంగా మట్టి, మట్టి ఇటుకలు, సరిగా పటిష్టం చేయని రాళ్లతో కట్టబడతాయి. ఒక చిన్న ప్రకంపన వస్తే చాలు మొత్తం గోడలు కూలి నిద్రలో ఉన్న ప్రజ లను సమాధి చేస్తుంది. ఈ బలహీనమైన నిర్మాణా లకు తోడు, పటిష్టమైన విపత్తు నిర్వహణ వ్యవస్థ లేకపో వడం, సహాయక చర్యలు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం. దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్యుద్ధాలు, రాజకీయ అస్థిరత, తీవ్రమైన ఆర్థిక క్షీణత దేశాన్ని కోలుకో లేని విధంగా దెబ్బతీశాయి. 2021లో తాలిబాన్ అధికారాన్ని చేపట్టిన తర్వాత అంతర్జాతీయ సమాజంతో సంబంధాలు తెగిపోయాయి. ఫలితంగా, అత్యవసర సహా యం ఆలస్యంగా చేరుకుంది. అలాగే, కొండ ప్రాంతాలు, దుర్గమమైన రహదారులు సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకోవడానికి అడ్డంకులుగా మారా యి. శిథిలాల కింద చిక్కుకున్నవారిని రక్షించడానికి అత్యంత కీలకమైన మొదటి కొన్ని గంటలు వృథా అయ్యాయి, ఫలితంగా ప్రాణనష్టం ఊహించనంతగా పెరిగింది. ఈ భూకంపం అఫ్ఘనిస్తాన్‌కు కొత్తకాదు. కానీ ఇది వారి జీవితంలో ఒక భాగం కావడం బాధాకరం. అఫ్ఘనిస్తాన్ ఈ విషాద వలయం నుండి బయట పడాలంటే, కేవలం అత్యవసర సహాయం సరిపోదు. అంతర్జాతీయ సమాజం దీర్ఘకాలికంగా, వ్యూహాత్మకంగా సహాయం అందించాలి. ఆహారం, వస్త్రాలు, వైద్య సామాగ్రికి పరిమితం కాకుండా, దేశం మౌలిక సదుపాయాలను తిరిగి నిర్మించడానికి విపత్తు నిర్వహణ సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఉపయోగపడాలి. భూకంపాలను తట్టుకునేలా బలమైన నిర్మాణాలను ప్రోత్సహించాలి. స్థానిక సాంకేతికతలతో, తక్కువ ఖర్చుతో కూడిన ఇండ్లను నిర్మించడానికి వారికి సహాయం చేయాలి. అంతర్జాతీయ నిపుణులు అఫ్ఘనిస్తాన్ ఇంజనీర్లకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ మార్పు సాధ్యమవుతుంది. భూకంపాల గురించి ప్రజలకు ముందుగా హెచ్చరికలు జారీచేసే వ్యవస్థలను ఏర్పాటు చేయాలి. సహాయక బృందాలకు శిక్షణ ఇవ్వడం, నిధులు సమకూర్చడం, అత్యవసర సామాగ్రిని నిల్వ చేయడం చాలా అవసరం. పాఠశాలలు, గ్రామాలు, ఇతర సంస్థల ద్వారా భూకంపాల సమయంలో ఎలా వ్యవహరించాలో ప్రజలకు అవగాహన కల్పించాలి. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, అంతర్జాతీయ సమాజం మానవతా దృక్పథంతో అఫ్ఘనిస్తాన్‌కు సహాయం అందించాలి. తాలిబాన్ ప్రభుత్వం కూడా ప్రపంచ దేశాలతో తిరిగి సంబంధాలను ఏర్పరచుకుని, విపత్తు నిర్వహణకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని పొందాలి.ఈ భూకంపం కేవలం అఫ్ఘనిస్తాన్‌కు మాత్రమే ఒక విషాదం కాదు, ఇది ప్రపంచ మానవత్వానికి ఒక పరీక్ష.

## జీఎస్టీ వసూళ్లలో ఆంధ్రా రికార్డ్

విజయవాడ, సెప్టెంబర్ 3, ఏపీలో కూటమి ప్రభుత్వం మరో సరికొత్త రికార్డు సృష్టించింది. జీఎస్టీ వసూళ్లలో గణనీయమైన వృద్ధి సాధించింది. గత ఏడాదితో పోల్చితే రికార్డు స్థాయిలో జీఎస్టీ వృద్ధి నమోదు అయింది. దేశ సగటు వృద్ధి పది శాతం కాగా.. ఏపీలో రెట్టింపు వృద్ధి ఉంది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత జిఎస్టి వసూళ్లలో వెనుకబడి ఉంది. దీంతో విపక్షం సైతం దీనిని ప్రచారాస్త్రంగా మార్చుకుంది. దానికి కారణం లేకపోలేదు. అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. జీఎస్టీ వసూళ్లలో వెనుకబాటు కనిపించడంతో.. ఇదే నా సంపద సృష్టి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రశ్నించడం ప్రారంభించింది. దీనికి సమాధానం కూడా ఇవ్వలేకపోయింది కూటమి. అయితే గత ఏడాదిగా చేసిన ప్రయత్నం గత నెల నుంచి కనిపించింది. జూలై నెలలో జీఎస్టీ వసూళ్లలో పురోగతి ప్రారంభం అయింది. ఆగస్టు నెలకు సంబంధించి ఏకంగా 21% వృద్ధి కనిపించడం విశేషం.దేశంలో జీఎస్టీ వృద్ధి గత ఏడాదితో పోల్చుకుంటే 10% పెరిగింది. కానీ ఏపీకి వచ్చేసరికి 21 శాతానికి పెరగడం మాత్రం గుర్తించాల్సిన అంశం. 2025 ఆగస్టులో రూ.3989 కోట్ల రాబడి వచ్చింది జిఎస్టి ద్వారా. దేశంలో జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక రాబడి అని అధికారులు చెబుతున్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల కంటే చాలా ఎక్కువ. సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, అండమాన్ నికోబార్ దీవులను మినహాయిస్తే జీఎస్టీ వసూళ్లలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. గత ఏడాది ఆగస్టులో జిఎస్టి వసూలు రూ.3298 కోట్లు రాగా.. ఈ ఏడాది అదే ఆగస్టులో రూ.3989 కోట్లు రావడం విశేషం.2018 నుంచి జిఎస్టి అమల్లోకి వచ్చింది. అయితే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపద సృష్టిస్తామని చంద్రబాబు ప్రకటనలు చేశారు. క్షేత్రస్థాయిలో జీఎస్టీ వసూలు చూస్తుంటే మాత్రం ఇబ్బందికరంగా ఉన్నాయి. వాస్తవానికి 2023 ఆగస్టు తో పోలిస్తే.. 2024 ఆగస్టులో నికర జీఎస్టీ వసూలు 14.38 శాతానికి పెరిగాయి. స్థూల జీఎస్టీ వసూళు అయితే 14.67% వృద్ధిని నమోదు చేశాయి. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం పై విమర్శలు తప్పలేదు. 2024 ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ ద్వారా రూ.21,164 కోట్ల ఆదాయం వచ్చింది.. అదే 2025లో ఇది రూ.22352 కోట్లకు చేరింది. అదే సమయంలో ఇంధన రంగంలో కూడా వృద్ధి పెరిగింది. ఆగస్టు నెలలో జీఎస్టీ వసూళ్ల వివరాలు చెప్పేందుకు ముందుకు వచ్చారు వాణిజ్య పనుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు. గత ఏడాదితో పోలిస్తే వసూళ్లు బాగా పెరిగాయని.. పెట్రోల్ అమ్మకాలు పెరగడం వల్ల కూడా ప్రభుత్వానికి ఆదాయం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు జీఎస్టీ పెరుగుతూ వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవానికి కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత జీఎస్టీ వసూళ్లు కొన్ని నెలల పాటు తగ్గాయి. దీనిపై విమర్శలు రావడంతో సీఎం చంద్రబాబు స్పందించారు. వరుసగా సమీక్షలు నిర్వహించారు. అవి ఫలితం ఇవ్వడం ప్రారంభించాయి. జీఎస్టీ లో పెరుగుదల మొదలైంది.

## ఇక అమరావతి పరుగులు

అమరావతి, సెప్టెంబర్ 3, అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఏపీ సర్కారు నిర్ణయించింది. ఇందుకోసం స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మొత్తం ఏడు అంశాలకు ఆమోదం తెలిపారు. అలాగే స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా చేర్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేలా ఏపీ సర్కారు అడుగులు వేస్తోంది. ఈ క్రమంలోనే ఏపీ ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం 52వ సీఆర్డీఏ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అమరావతి నిర్మాణ పనులపై ప్రధానంగా దృష్టి సారించారు. రాజధాని అమరావతిలో కీలక నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అలాగే సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఏడు అంశాలకు ఆమోదం లభించింది. అమరావతిలో కీలక ప్రాజెక్టులు త్వరితగతిన కార్యరూపం దాల్చేలా స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి బయో డిజైన్ ప్రాజెక్టును కూడా తీసుకురావాలని సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. అమరావతిలో హెల్త్ సిటీ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ హెల్త్ సిటీ పరిధిలోనే బయో డిజైన్ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఈ బయో డిజైన్ ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలు అందిస్తారు. ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యులు అయ్యేందుకు ఏడు దేశాల నిపుణులు, సంస్థలు సిద్ధంగా ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఈ నేపథ్యంలో బయో డిజైన్ ప్రాజెక్టును కూడా స్పెషల్ పర్పస్ వెహికల్ పరిధిలోకి తేవాలని ఆదేశించారు.మరోవైపు అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఎన్టీఆర్ విగ్రహం, స్పోర్ట్స్ సిటీ, ఐకానిక్ బ్రిడ్జి, స్మార్ట్ ఇండస్ట్రీస్, రోప్ వే, రివర్ ఫ్రంట్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి ప్రాజెక్టులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల కోసం స్పెషల్ పర్పస్ వెహికల్ దోహదపడుతుంది. ఆయా ప్రాజెక్టుల డిజైన్ దగ్గర నుంచి రెవెన్యూ జనరేషన్, నిర్మాణం పూర్తి అయ్యేంత వరకు ఎస్పీవీనే పూర్తి బాధ్యత వహించనుంది.మరోవైపు అమరావతి రాజధాని ప్రాంతంలో అర్బన్ డిజైన్లు, ఆర్కిటెక్చరల్ గైడ్ లైన్స్ మీద చంద్రబాబు కీలక సూచనలు చేశారు. డిజైన్లను ఆమోదించే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని.. అమరావతి ఆకర్షణీయంగా కన్పించేలా ఉండాలని సూచించారు. ప్రతి కట్టడమూ ప్రజలను ఆకర్షించేలా ఉండాలని స్పష్టం చేశారు. రాజధాని పరిధిలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం కోసం ముందుకొచ్చిన సంస్థలకు భూములు ఇచ్చేందుకు సీఎం అంగీకారం తెలిపారు. మాస్టర్ ప్లాన్ అవసరాలకు అనుగుణంగా భూ సేకరణ చేపట్టాలంటే రైతులతో మాట్లాడి.. వారికి ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా చేపట్టాలని స్పష్టం చేశారు.

## జగన్ తప్పు చేస్తున్నారా,,, రైట్ చేస్తున్నారా



విజయవాడ, సెప్టెంబర్ 3, వైసీపీ చీఫ్ జగన్ తప్పు చేస్తున్నారు. అసెంబ్లీకి గైర్హాజరవుతూ ఆయన తనకు వచ్చే సానుభూతిని కూడా కాదనుకుంటున్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డితో సమాన వయస్కుడు, రాజకీయంలో సహచరుడు అయిన చంద్రబాబు తనకంటే వయసులోనూ, అనుభవంలోనూ చిన్నవాడైన జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దాదాపు మూడున్నరేళ్ల పాటు శాసనసభ సమావేశాలకు హాజరయ్యారు. అవమానాలను భరించారు. జగన్ కాకపోయినా వైసీపీ నేతలు చాలా మంది చంద్రబాబుపై దుర్భాషలాడుతున్నా ఆయన నవ్వుతూ స్వీకరించారు. అదే ఆయనకు వరంగా మారింది. 2024 శాసనసభ ఎన్నికల్లో ఆయనకు సింపతీ తెచ్చి పెట్టడానికి అసెంబ్లీ సమావేశాల్లో మాటలు పడటం కూడా ఒక కారణమని అంగీకరించాలి. ఒక పొరుగున ఉన్న తెలంగాణలోనూ కేసీఆర్ శాసనసభకు వెళ్లడం లేదు. అక్కడ కూడా తన కంటే వయసులో, అనుభవంలో చిన్నవాడైన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండటంతో కేసీఆర్ శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్నారు. అయితే కేసీఆర్ కు ఒక అడ్వాంటేజీ ఉంది. కేసీఆర్ రాకపోయినా బలమైన గొంతుకలు వినిపించే నేతలు బీఆర్ఎస్ లో ఉన్నారు. కేసీఆర్ కు దీటుగా మాట్లాడే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి వంటి వారు అధికార పక్షాన్ని ఇరుకున పెట్టగలరు. కానీ జగన్ కు ఉన్న పది మంది శాసనసభ్యుల్లో అటువంటి వారు లేకపోవడం కొంత ఇబ్బందికరమే. అయినా జగన్ శాసనసభకు వచ్చి అవమానాలు పడినా తర్వాత ఆనందం దక్కుతుందని వైసీపీ నేతలే ఆఫ్ ది రికార్డుగా వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విసిరిన సవాల్ కు ఏ మేరకు స్పందించాలన్నది చూడాలి. చంద్రబాబు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని చంద్రబాబు వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. ఎవరిది విధ్వంసమో? ఎవరిది అభివృద్ధో తేల్చుకుందామని అన్నారు. జగన్ శాసనసభకు వచ్చినా ఎద్దేవా చేస్తారు. ఆయన ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులలో జరిగిన అవినీతిని ప్రశ్నిస్తారు. పవన్ కల్యాణ్, లోకేశ్ లు మాత్రమే కాకుండా చంద్రబాబు ప్రాపకం పొందేందుకు, లోకేశ్ నుంచి మన్ననలను పొందేందుకు టీడీపీ నేతలు ఖచ్చితంగా రెచ్చిపోతారు. అది జగన్ కు అడ్వాంజేజీ అవుతుంది. కొద్ది సమయం అవమానాలు పడినా భవిష్యత్ లో రాజకీయంగా లాభం చేకూరుతుంది. కానీ జగన్ తన మొండి పట్టు వీడటం లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప శాసనసభకు వెళ్లనని భీష్మించుకుని కూర్చున్నారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతిపక్ష హోదా నాలుగేళ్లు ఇవ్వను కాక ఇవ్వదు. కానీ జనం దృష్టిలో జగన్ శాసనసభకు గైర్హాజరవుతున్నారన్న పేరు మాత్రం మూటగట్టుకోక తప్పదు. దాని కంటే కొన్ని రోజులు అవమానాలు భరించడానికి జగన్ సిద్ధమయితే అది తమకు లాభిస్తుందని కొందరు వైసీపీ నేతలు చెబుతున్నప్పటికీ జగన్ చుట్టూ ఉన్న కోటరీ మాత్రం పడనివ్వడం లేదని తెలిసింది. జగన్ శాసనసభ కు వెళ్లనంత వరకూ కూటమి పార్టీ నేతలు సవాళ్ల మీద సవాళ్లు విసురుతూనే ఉంటారు. అంది వచ్చే అవకాశాన్ని జగన్ కావాలని కాదనుకుంటున్నట్లే కనిపిస్తుంది.

### రికార్డు స్థాయిలో ఏపీకి ఎరువుల కేటాయింపు

**ఏపీకి అదనంగా మరో 53 వేల మెట్రిక్ టన్నుల యూరియా**

**ఖరీఫ్ లో 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా**

**రబీకి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

అమరావతి : గతంలో ఎన్నడూ లేనంతగా రాష్ట్రానికి ఎరువుల కేటాయింపు జరుగుతోంది. ప్రస్తుత కేటాయింపులకు అదనంగా 53 వేల మెట్రిక్ టన్నుల యూరియాను కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ యూరియా నౌకల ద్వారా కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్టులకు చేరుకుంది. యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల విషయంలో గత ఏడాది కంటే ఈ ఏడాది గణనీయంగా విక్రయాలు పెరిగాయని వ్యవసాయ శాఖ తెలిపింది. రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని కేంద్రానికి ఎప్పటికప్పుడు వివరిస్తూ ఉండడంతో రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు జరుపుతూ కేంద్రం నిర్ణయం తీసుకుందని అధికారులు చెప్పారు. కేంద్రం ఇచ్చిన ఎరువులు, యూరియా నిల్వలను మార్క్‌ఫెడ్ సమన్వయంతో రైతులకు సమయానికి అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కాకినాడ పోర్టుకు 17,154 మెట్రిక్ టన్నులు, కృష్ణపట్నం పోర్టుకు 9,200 మెట్రిక్ టన్నులు, గంగవరం పోర్టుకు 26,547 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకుంది. ఈ సరఫరాతో పాటు గత 10 రోజుల్లో రాష్ట్రానికి 22 వేల మెట్రిక్ టన్నుల యూరియా చేరగా..వచ్చే 10 రోజుల్లో అదనంగా 30 వేల మెట్రిక్ టన్నులు రానున్నట్టు వ్యవసాయ శాఖ తెలియచేసింది. దీనికి తోడు దేశీయంగా వివిధ కంపెనీల నుంచి సరఫరా అయ్యే ఎరువులు కూడా అందుబాటులో ఉన్నాయని, రైతులకు ఎరువుల సమస్య తలెత్తే అవకాశం లేదని వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఖరీఫ్ సీజన్ కు ఇప్పటి వరకూ 5.65 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు సరఫరా అయినట్టు వ్యవసాయశాఖ తెలిపింది. అటు వచ్చే రబీ సీజన్ కు కూడా మరో 9 లక్షల మెట్రిక్ టన్నుల్ని సిద్ధం చేస్తున్నట్టు వెల్లడించింది.

## సీబీఐకి సుగాలి ప్రీతి కేసు

విజయవాడ, సెప్టెంబర్ 3, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసును ఏపీ ప్రభుత్వం మరోసారి కేంద్ర దర్యాప్తు సంస్థకు (సీబీఐ) అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. 2017 ఆగస్టు 18న సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ తర్వాత వైసీపీ హయాంలో సుగాలి ప్రీతి కేసు సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు తీరు సరిగా జరగకపోవటంతో.. ఈ కేసును మరోసారి

రాష్ట్రంలో సంచలనం రేపిన సుగాలి ప్రీతి కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. వైసీపీ హయాంలో ఈ కేసును సీబీఐకు అప్పగించారు. అయితే దర్యాప్తు సరిగా జరగలేదని భావిస్తున్న నేపథ్యంలో మరోసారి సీబీఐకు అప్పగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర దర్యాప్తు సంస్థకు లేఖ రాయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. గురువారం రోజున జరిగే ఏపీ కేబినెట్ సమావేశంలోనూ ఈ విషయంపై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు 2017 ఆగస్టు 18వ తేదీన సుగాలి ప్రీతి మృతదేహం.. కర్నూలులోని పాఠశాల వసతి గృహంలో కనిపించింది. సీలింగ్ ఫ్యాన్‌కు వేలాడుతూ సుగాలి ప్రీతి మృతదేహం కనిపించడం అప్పట్లో సంచలనం రేపింది.మరోవైపు సుగాలి ప్రీతి తల్లి పార్వతి కూడా ఇటీవల ఈ విషయంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మీద సంచలన వ్యాఖ్యలు చేస్తున్న సంగతి తెలిసిందే. సుగాలి ప్రీతి కేసు వెలుగులోకి తీసుకురావటంలో పవన్ కళ్యాణ్ పాత్ర ఉంది. కర్నూలులో జనసేన కార్యకర్తలతో కలిసి పవన్ కళ్యాణ్ పోరాటంతోనే సుగాలి ప్రీతి కేసు చర్చనీయాంశమైంది. అయితే అప్పట్లో తనకు అండగా నిలిచిన, తన పోరాటానికి మద్దతుగా నిలిచిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు పట్టించుకోవడం లేదంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి ఆరోపిస్తున్నారు. అయితే జనసేన పోరాటంతోనే ఈ కేసు సీబీఐకు అప్పగించారని.. తమ పోరాటంతోనే సుగాలి ప్రీతి కుటుంబానికి స్థలం, పొలం . ఉద్యోగం కూడా వచ్చాయని పవన్ కళ్యాణ్ ఇటీవల ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు.

అలాంటి తమపై సుగాలి ప్రీతి తల్లి విమర్శలు చేయడం బాధకరమంటూ పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు.సబ్బు, లిక్విడ్ అవసరమే లేదు గిన్నెలు క్లీన్ చేయడానికి బిర్యానీ ఆకులు ఉంటే చాలు,ఎలా వాడితే వంటసామాన్లు మెరుస్తాయో తెలుసానేను చేసిన పోరాటాన్ని సుగాలి ప్రీతి తల్లి మర్చిపోవడం బాధాకరం: పవన్ కళ్యాణ్ఈ నేపథ్యంలో సుగాలి ప్రీతి తల్లి కూడా స్పందించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను ఉద్దేశిస్తూ ప్రభుత్వం ఇచ్చిన స్థలం, పొలం, ఉద్యోగం అన్నీ వెనక్కి ఇచ్చేస్తానని.. తన కుమార్తెను వెనక్కి తీసుకురాగలరా అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ తనకు అపాయింట్మెంట్ కూడా ఇవ్వటం లేదని ఆరోపించారు. ఈ పరిణామాల నేపథ్యంలో సుగాలి ప్రీతి కేసును సీబీఐకు అప్పగించాలంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం ప్రాధాన్యం సంతరించుకుంది.

## అడ్డంగా దొరికిపోతున్న వైసీపీ సోషల్ మీడియా

విజయవాడ, సెప్టెంబర్ 3, ఒకప్పుడు వైయస్ జగన్ ను విమర్శించే క్రమంలో నారా లోకేష్ ఆభాసు పాలయ్యేవారు.. వైసిపి సోషల్ మీడియా కూడా లోకేష్ ను ఒక ఆట ఆడుకునేది. చినబాబు అని.. పప్పు అని.. మజ్జిగ తీయగా ఉందని ఇలా రకరకాలుగా విమర్శలు చేసేది. ఇప్పుడు ఆ విమర్శలకు లోకేష్ తావు ఇవ్వడం లేదు. అవకాశం ఇవ్వడం లేదు. అంతేకాదు అవకాశం దొరికితే వదిలిపెట్టడం లేదు. ఐదేళ్లు పూర్తిగా రాటు తేలిపోయాడు నారా లోకేష్. పైగా సామాజిక మాధ్యమాలను విపరీతంగా వినియోగించుకుంటూ వైసీపీ మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. తాజాగా తన ట్విట్టర్ ఖాతాలో ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని ప్రముఖంగా ప్రస్తావిస్తూ వైసీపీ అధినేతను విమర్శించారు టిడిపి యువ నేతతెలుగుదేశం పార్టీ యువ నేత కొత్త రాజకీయాలు చేస్తున్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రకాలుగా విమర్శలు చేస్తున్నప్పటికీ.. తనకంటూ బలమైన రాజకీయ పునాదిని వేసుకుంటున్నారు. ఎంతమంది ఎన్ని రకాలుగా వ్యాఖ్యలు చేస్తున్నప్పటికీ వచ్చిన అవకాశాన్ని వదిలిపెట్టడం లేదు. అవకాశం కోసం కొత్త వాతావరణాన్ని సృష్టించుకోడానికి వెనుకాడటం లేదు. అందువల్లే నారా లోకేష్ చాలామందికి నచ్చుతున్నాడు. జనం మెచ్చే నాయకుడిగా ఎదుగుతున్నాడు. బహుశా ఇంతటి మార్పు టిడిపి నేతలు కూడా ఊహించి ఉండరు. ఆ మార్పును తన ఒంట పట్టించుకోని సరికొత్త రాజకీయాలు చేస్తున్నారు నారా లోకేష్.పులివెందుల జడ్పిటిసి స్థానాన్ని కోల్పోయిన తర్వాత వైయస్ జగన్ తొలిసారిగా తన సొంత నియోజకవర్గానికి వచ్చారు. ఈ క్రమంలో పార్టీ నేతలతో భేటీ అయ్యారు. ఓటమికి సంబంధించి సమీక్ష కూడా నిర్వహించారు. నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి ఫలితం వస్తే.. ఎలా అని నేతల మీద మండిపడ్డట్టు తెలుస్తోంది. సతీష్ రెడ్డి, అవినాష్ రెడ్డి.. రవీంద్రనాథ్ రెడ్డి.. ఇంకా కొంతమంది సీనియర్ నాయకులతో జగన్ చాలాసేపు భేటీ అయ్యారు. అయితే జగన్ వచ్చిన తర్వాత ఆయనను కలవడానికి కార్యకర్తలు పోటీపడ్డారు. ఈ క్రమంలో తనను కలవడానికి కొంతమందికి మాత్రమే జగన్ అవకాశం ఇచ్చారు. వారికి పార్టీ నాయకులు పాస్ లు జారీ చేశారు..పాస్ లు మాత్రమే జగన్ ను కలిశారు.ఇదే విషయాన్ని ఓ పత్రిక ప్రముఖంగా ప్రస్తావించింది. దానిని ప్రముఖంగా పేర్కొంటూ లోకేష్ వ్యంగ్యంగా విమర్శలు చేశారు. ఎమ్మెల్యే ని కలవడానికి పాసులు ఇవ్వడం ఏంటని లోకేష్ మండిపడ్డారు. ఇది ఫ్యాన్ పార్టీ అధినేత స్టైల్ పరిపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. లోకేష్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.వైసిపి పాసుల వ్యవహారాన్ని ఓవర్గం మీడియా బలంగా ప్రచారం చేయడంతో సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడింది.. వాస్తవానికి ఎప్పుడు కూడా ఇటువంటి పాసుల వ్యవహారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయ నాయకులు ప్రోత్సహించలేదు. ఒకవేళ కార్యకర్తలతో అంతర్గత సమావేశాలు నిర్వహించాలంటే.. ముందుగానే వర్తమానం పంపేవారు. వర్తమానం అందిన కార్యకర్తలతో మాత్రమే నాయకులు మాట్లాడేవారు. అంత తప్ప ఇలా పాసులు ఎన్నడూ ఇవ్వలేదు. దీనినే రాజకీయ విశ్లేషకులు తప్పు పడుతున్నారు.

# వైజాగ్ చుట్టూ పార్టీల చక్కర్లు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, సరిగ్గా గమనిస్తే ఏపీలోని ప్రధాన పొలిటికల్ పార్టీలన్నీ వైజాగ్ మీదే పూర్తి ఫోకస్‌తో పని చేస్తున్నాయి. వ్యూహాలు రచిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో బలమైన ముద్ర వేసిన ఆయా పార్టీలు ఇప్పుడు వైజాగ్ తమ కార్య స్థానంగా చేసుకోవాలని చూస్తున్నాయి. వైజాగ్ నుంచి ఉత్తరాంధ్ర మొత్తం వ్యాపించాలనేది వాటి వ్యూహంగా స్పష్టం అవుతోంది. ప్రస్తుతం ఏపీలో టిడిపికి అత్యంత బలమైన ప్రాంతం ఏది అంటే అమరావతి అనే చెప్పాలి. 2019 నుంచి 2424 మధ్యలో జరిగిన పరిణామాలు అమరావతి ప్రాంతంలో టిడిపిని బలమైన శక్తిగా మార్చాయి. అక్కడ రైతులు గ్రామస్తులు టిడిపికి పూర్తి పట్టం కట్టారు. దానితో పాటు వైజాగ్‌ను కూడా తమ గుప్పెట్లో పెట్టుకుంటే రాజకీయంగా తిరుగు ఉండదని టిడిపి భావిస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, టిడిపి భావి అధినేత నారా లోకేష్ పదే పదే వైజాగ్ వెళ్లడం పెద్ద కార్యక్రమాలన్నిటికీ వైజాగ్‌ని వేదిక చేసుకోవడం ఆ పార్టీ వ్యూహంపై స్పష్టతనిస్తోంది. అలాగే గూగుల్ టిసిఎస్ లాంటి కార్పొరేట్ కంపెనీలకు వైజాగ్‌ని కేంద్రంగా చేస్తూ ఈ రాష్ట్రంలో మరో సైబరాబాద్‌గా విశాఖకు గుర్తింపు తెచ్చే ప్రయత్నంలో తెలుగుదేశం ఉంది. అమరావతి తోపాటు వైజాగ్‌పై కూడా పూర్తి పట్టు సాధిస్తే భవిష్యత్తులో అడ్డే ఉండదనేది టిడిపి వ్యూహం అంటున్నారు ఎనలిస్ట్ లు రాయలసీమ జిల్లాల్లో బలంగా ఉన్న వైసిపి రాజధాని ప్రాంతంలో మాత్రం బాగా దెబ్బతింది. మూడు రాజధానుల బిల్లు తేవడం, అమరావతి రైతులపై నిర్బంధం వంటివి ఆ ప్రాంత ప్రజలు వైసిపికి దూరం జరిగేలా చేశాయి. ఇప్పటికీ అమరావతిపై పార్టీ స్టాండ్ ఏమిటి అనేది కింది స్థాయి నేతలకూ అర్థం కావడం లేదు. కానీ వైజాగ్‌ను మాత్రం తమ కార్యక్రమాలకు వేదికగా చేసుకోవాలని ఆ పార్టీ తీవ్రంగా ప్రయత్నించింది. తాము అధికారంలో ఉన్న ఐదేళ్లు వైజాగ్ చాలా ప్రాధాన్యత కల్పించింది. ఒకవేళ ఈ ఎన్నికల్లో వైసిపి గెలిచుంటే వైజాగ్‌నే ఏపీకి రాజధానిగా మార్చేసి ఉండేది. ఆ మేరకు ఎన్నికల సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఒకటికి రెండుసార్లు ప్రస్తావించారు కూడా.అయితే 2019-24 మధ్య పార్టీ కీలక నేతలు విజయసాయిరెడ్డి, ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ లాంటి వాళ్ళ మధ్య కీచులాటలు రియల్ ఎస్టేట్ గొడవలు విశాఖలో పార్టీని దెబ్బతీశాయి. తర్వాత వైవీ సుబ్బారెడ్డిని అక్కడ కీలక నేతగా ఎస్టాబ్లిష్ చేసే ప్రయత్నం చేసినా అప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చేసింది. 24 ఎన్నికల తర్వాత కొంతకాలం సైలెంట్‌గా ఉన్న వైసీపీ ఈమధ్య మళ్లీ దూకుడు పెంచుతోంది. బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్ లాంటి మాజీ మంత్రులు విశాఖ నుంచే ప్రస్తుత ప్రభుత్వంపై ఎదురుదాడి మొదలుపెట్టారు. ఎలాగైనా ఉత్తరాంధ్రలో మళ్ళీ బలపడాలనేది వైసీపీ ఆలోచన. రాయలసీమలో తాము బలంగా ఉన్నామని ఉత్తరాంధ్రలో కూడా బలపడితే తమ కొట్టే ఉండదనేది వైసిపి వ్యూహంగా కనిపిస్తోంది అనే విశ్లేషణలు వెలువడుతున్నాయి.జనసేన మొదటి నుంచి వైజాగ్ మీద పూర్తి స్థాయిలో దృష్టి పెట్టింది. గోదావరి జిల్లాలు జనసేనకు అంతకుముందు ప్రజారాజ్యానికి అండగా ఉన్న మాట వాస్తవం. 2019 ఎన్నికల్లో ఆ పార్టీకి వచ్చిన ఒక్క సీటు కూడా తూర్పుగోదావరి జిల్లా నుంచి. అయినప్పటికీ విశాఖపై పవన్ కల్యాణ్ ప్రత్యేక ప్రేమ చూపిస్తున్నారు. ఆ ఎన్నికల్లో ఆయన భీమవరంతోపాటుగా గాజువాక నుంచి కూడా పోటీ చేశారు. కానీ గెలిస్తే ఆయన అక్కడ స్థానికంగా ఉండరు అనే ప్రచారం ఎక్కువగా జరగడంతో గాజువాకలో ప్రజలు ఓటు వేయలేదు అని జనసేన చెబుతోంది.2019-2024 మధ్య పవన్ కల్యాణ్ వైజాగ్‌లో ముఖ్యమైన కార్యక్రమాలు చేపట్టే ప్రయత్నం చేశారు. అప్పట్లో నోవాటెల్ ఇన్సిడెంట్ ఆయనకు పెద్ద ప్రచారం కల్పించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా ఆయన ఫోకస్ ఎక్కువగా ఉత్తరాంధ్ర మన్యం ప్రాంతాలపైన ఉంది. స్వయంగా అక్కడ పర్యటించడం, రోడ్లు వేయించడం వంటి కార్యక్రమాలతో పాటుగా ఇటీవల "సేన తో సేనాని" కార్యక్రమాన్ని కూడా వైజాగ్ లోనే నిర్వహించారు పవన్ కల్యాణ్. మెట్రోపాలిటన్ సిటీ అయినందన అన్ని అవకాశాలు ఉన్న విశాఖలో యంగ్ జనరేషన్ ని ఆకట్టుకుంటే జనసేనకు అడ్డే ఉండదనేది ఆయన ఆలోచన. గోదావరి జిల్లాల నుంచి ఉత్తరాంధ్ర వరకు జనసేన ముద్ర బలంగా వేసే వ్యూహంలో పవన్ కల్యాణ్ ఉన్నట్టు రాజకీయ విశ్లేషకుల అంచనా.ఎలాగైనా ఏపీలో బలపడాలని చూస్తున్న బిజెపికి మిగిలిన ఏకైక మార్గంగా వైజాగ్ కనిపిస్తోంది. అందుకే గతంలో కన్నా లక్ష్మీనారాయణ సోము వీర్రాజు ఇలాంటి వాళ్లకు బీజేపీ అధ్యక్ష పదవి కట్టబెట్టిన కమలం పార్టీ మొన్నటి వరకు ఒకప్పుడు వైజాగ్ ఎంపీగా పని చేసిన పురందేశ్వరి, ప్రస్తుతం వైజాగ్ వాసి మాధవ్‌కు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. వైజాగ్‌లో ఉత్తరాది రాష్ట్రాలకు సంబంధించిన జనాభా ఎక్కువగా ఉండటం వాళ్లలో బిజెపికి పట్టు ఉండడంతో ముందు ఆ ప్రాంతంలో బలపడితే తర్వాత నెమ్మదిగా ఏపీలోని మిగతా ప్రాంతాలకు విస్తరించ వచ్చనేది వారి ఆలోచన.ఉమ్మడి చిత్తూరు మినహా రాయలసీమలో వైసిపి, అమరావతి ప్రాంతంలో టీడీపీ, గోదావరి జిల్లాల్లో జనసేన బలంగా కనిపిస్తున్న ప్రస్తుత తరుణంలో వైజాగ్‌ను ఒక అవకాశంగా బీజేపీ భావిస్తోంది అన్న మాట వినిపిస్తోంది. జీవీఎల్ నరసింహారావు లాంటి బీజేపీ నేతలు కూడా నెమ్మదిగా వైజాగ్‌లో పార్టీని విస్తరించే ప్రయత్నం ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఇలా అన్ని పార్టీలూ రాజకీయంగా వైజాగ్‌లో ముద్ర వేసే ప్రయత్నంలో పోటీ పడుతున్నాయి. ఇంతకూ వైజాగ్ సహా ఉత్తరాంధ్ర వాసులు ఏ పార్టీని అక్కున చేర్చుకుంటారో కాలమే తేల్చాలి.

# నేడు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం



నగరం నిద్రపోతున్న వేళ... తొలి కోడి కూతకు ముందే అతడు మేల్కొంటాడు.రవి కిరణాలు ప్రసరించక మునుపే.. ఎముకలు కొరికే చలిలోనూ ప్రపంచాన్ని గుప్పిట పట్టి ఆ సంగతులన్నింటినీ ఇంటింటికీ చేరవేస్తాడు. తానెవరో కూడా కన్పించక... ఇలా వచ్చి, అలా వెళ్లిపోతాడు. పేరుకు మాత్రమే అతడు పేపర్ బాయ్...కానీ, అతడో సామాజిక సారథి.. వార్తా పత్రికలను పాఠకులకు చేర్చే నిత్య నూతన వారధి. అతనికి కూడా ఒక రోజు వుందోచ్.. ఈరోజు ప్రపంచ పేపర్ బోయ్స్ దినోత్సవం. తొలి పేపర్ బాయ్‌గా గుర్తింపు పొందిన బార్నీ ఫ్లాహెర్టీ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా సెప్టెంబరు 4న అంతర్జాతీయ పేపర్‌బాయ్ దినోత్సవం జరుపుతున్నారు. మొట్టమొదటి పేపర్ బాయ్ అమెరికాకు చెందిన బార్నీ ఫ్లాహెర్టీ. ఆ రోజుల్లో పేపర్ వెయ్యాలంటే అక్కడి ప్రజలు నామోషీగా భావించేవారు. బార్నీ మాత్రం డిగ్నిటీ ఆఫ్ లేబర్ అన్నట్టు తన పరిస్థితికి తగ్గట్టు తాను పేపర్ బాయ్‌గా చేస్తే తనకు ఖర్చులకు డబ్బులు వస్తాయని అనుకున్నాడు. అనుకున్నదే తడవుగా పేపర్ బాయ్ గా చేరిపోయాడు. 1833 నాటికి అతడి వయస్సు 10 సంవత్సరాలు. ఆయన అప్పట్లో న్యూయార్క్ సన్ పేపర్ వేసేవాడు. తెల్లవారకముందే దిన పత్రిక ఇంటికి చేరవేస్తుండడంతో ఇతర పేపర్ల వినియోగదారులు సైతం బార్నీ వేసే న్యూయార్క్ సన్ పేపర్‌నే కోరుకున్నారు. దీంతో అనతికాలంలోనే ఆ పత్రిక చందాదారులు రెట్టింపయ్యారు. బార్నీ అనంతరం మరికొందరు పేపర్ బాయ్‌గా చేరినా వారందరికీ అతడే ఆదర్శంగా నిలిచారు. బార్నీ సేవలు గుర్తించిన పత్రికా యాజమాన్యం అతడికి మరిన్ని బాధ్యతలు అప్పగించింది. పేపర్ బాయ్‌గా చాలా మంది పాఠకుల హృదయాల్లో స్థానం సంపాదించిన బార్నీ పుట్టినరోజు (సెప్టెంబర్ 4)ను ఆయా పత్రికా సంఘాల నాయకులు పేపర్ బాయ్స్ డే గా ప్రకటించారు. నాటి నుంచి ప్రపంచంలోని అన్ని పత్రికల యాజమాన్యాలు బార్నీ పుట్టిన రోజున పేపర్ బాయ్స్‌డేగా ఫాలో అవుతున్నాయి. ఇదిలా ఉండగా అమెరికాలోని హ్యూస్టన్‌లో టెక్సాస్ ప్రెస్ అసోసియేషన్ 125 వార్సికోత్సవం సందర్భంగా బార్నీ గౌరవార్థం అతడి కాంస్య విగ్రహాన్ని 2005లో ఏర్పాటు చేసింది.

కత్తిమీద సాములాంటిదే

పేపర్‌బాయ్ పని అంటే.. ఏదో పేపర్లు తీసుకొని ఉదయం ఇళ్ల వద్ద వేసి వెళ్లిపోతారని అనుకుంటారు అంతా. అయితే ఇందులో ఉన్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. ఎందరో పాత్రికేయులు రేయింబవళ్లు శ్రమించి సేకరించిన వార్తలను సబ్‌ఎడిటర్లు సరిచేసి ముద్రణ ఆమోదయోగ్యంగా మలుస్తారు. ఆ తర్వాత ముద్రించబడ్డ దిన పత్రికలను పాఠకులకు చేరవేయాల్సిన బాధ్యత పేపర్‌బాయ్‌లదే. తెల్లవారు జామున 3.30 గంటలకు ముందే పేపర్‌బాయ్‌లు నిద్రలేచి సైకిల్‌పై బయలుదేరి పేపర్ కట్టలు వచ్చే పాయింట్లకు చేరుకుంటారు. దినపత్రికలను సర్దుకున్నాక పై అంతస్థులో ఉన్న ఇళ్లకు పేపర్‌ను ఎగర వేసేందుకు తాడుతోనూ, పేపర్‌నే పొట్లంగా మలిచి ఆ కట్టలను సైకిల్‌పై సర్దుకుని బయలు దేరుతారు. తమ ఖాతాదారులకు పత్రికలు వేసుకుంటూ ముందుకు సాగిపోతారు. పేపర్ వేసే క్రమంలో సైకిల్ లేదా ద్విచక్ర వాహనం మరమత్తులకు గురవడం, ఆరోగ్యం బాగలేక నిద్రలేవడం ఆలస్యమైతే ఇక తిట్ల దండకాలే. బిల్లులు సకాలంలో వసూలు చేయకపోతే ఏజెంట్లు జీతాలు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేయడం ఇలా చాలా బాధలే ఉన్నాయి.... ఎందరో మహనీయులు: భారత రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విద్యార్థి దశలో పేపర్‌బాయ్‌గా పని చేశారు. తన విద్యార్థి దశలో పుస్తకాల ఖర్చుల కోసం తెల్లవారుజామునే లేచి ఇంటింటా పేపరు వేసేవారు. ఇక ప్రఖ్యాత జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రాపూరి భరద్వాజ కూడా పేపర్‌బాయ్‌గా పని చేశారు. స్వాతంత్రోద్యమం ఉవ్వెత్తున జరుగుతున్న రోజుల్లో బాలగంగాధర్ తిలక్ సైతం పీపుల్స్‌వార్ పత్రికకు కొన్నాళ్లపాటు పేపర్‌బాయ్‌గా పనిచేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో మహనీయులు, మహాను బావులు పేపర్‌బాయ్‌లుగా పనిచేసిన వారే.

# విశాఖలో గల్లీ బాయ్ గా పవన్



విశాఖపట్టణం, సెప్టెంబర్ 3, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరంతో ఎంతో అనుబంధం ఉంది. సినీ రంగంలో టర్నింగ్ పాయింట్ కు విశాఖపట్నం. రాజకీయాల్లో మార్గదర్శకం చేసింది కూడా ఇదే నగరం. చాలా సందర్భాల్లో ఈ విషయాన్ని చెప్పుకొచ్చారు పవన్ కళ్యాణ్. పవన్ కళ్యాణ్ ఎక్కువగా విశాఖ నగరాన్ని ఇష్టపడడానికి అవే కారణాలు. ఇప్పటి సినిమా హీరోల మాదిరిగా పవన్ కళ్యాణ్ 20 ఏళ్లకే సినిమాల్లోకి రాలేదు. అసలు ఆయన సినిమా రంగంలోకి వచ్చే ఛాన్స్ లేదు. కానీ పవన్ కళ్యాణ్ కు విశాఖ నగరం సినిమాలకు అవకాశం కల్పించింది. అలా సినిమా ఛాన్సుల కోసమే విశాఖ నగరానికి వచ్చిన పవన్ కళ్యాణ్ కు చాలా అనుబంధం ఏర్పడింది. విశాఖ నగరంలో ప్రతి గల్లీ పవన్ కళ్యాణ్ కు తెలుసు. అంత అనుబంధం ఆయనది.సోదరుడు చిరంజీవి సినిమా ఇండస్ట్రీలో మెగాస్టార్. మరో సోదరుడు నాగబాబు నిర్మాతగా ఉన్నారు. మరోవైపు ఆర్టిస్టుగా కూడా రాణిస్తున్నారు. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ సినిమా ఎంట్రీ ఆలోచన చిరంజీవి భార్యది. అయితే అప్పటికే సిగ్గు, బిడియంతో ఉండేవారు పవన్ కళ్యాణ్. అందుకే యాక్టింగ్ లో శిక్షణ ఇప్పించాలని చిరంజీవి భావించారు. విశాఖ నగరంలో సత్యానంద్ దగ్గర శిక్షణ తీసుకున్న చాలామంది హీరోలు సినిమా రంగంలో రాణించారు. అలా పవన్ కళ్యాణ్ విశాఖ నగరంలో అడుగు పెట్టారు. సంగం-శరత్ థియేటర్ల ప్రాంతంలో అప్పట్లో ఉండేవారు. అలా సత్యానంద్ శిక్షణ లో రాటు తేలిన పవన్ అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి సినిమా ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయం అయ్యారు. తొలి సినిమాతో మెగాస్టార్ సోదరుడు గా పరిచయమైన పవన్.. తరువాత వెనుదిరిగి చూసుకోలేదు. సినిమాల జయప జయాలతో పని లేకుండా.. తనకంటూ ఒక స్టార్ డం ఏర్పాటు చేసుకున్నారు. తెలుగు చిత్ర పరిశ్రమలో పవర్ స్టార్ గా ఎదిగారు. అయితే తనకు నటుడిగా అవకాశం ఇచ్చింది విశాఖ నగరం అని సగర్వంగా చెబుతుంటారు పవన్.రాజకీయంగా కూడా పవన్ కళ్యాణ్ కు మార్గదర్శకం చేసింది విశాఖ నగరం. 2019 ఎన్నికల్లో తొలిసారిగా బరిలో దిగింది జనసేన పార్టీ. అప్పుడే పవన్ కళ్యాణ్ గాజువాక నియోజకవర్గం నుంచి పోటీ చేశారు. అక్కడ త్రిముఖ పోటీలో రెండో స్థానంలో నిలిచారు. ఓటమి చవిచూసినా నియోజకవర్గ ప్రజలకు పల్లెత్తు మాట అనలేదు. పైగా విశాఖ నగరం పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. విశాఖ ప్రజలకు చాలా సార్లు అండగా నిలిచారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విశాఖ పర్యటనకు వస్తే వైసిపి ప్రభుత్వం మూడు రోజులపాటు నిర్బంధించింది. ఆ సమయంలోనే పవన్ కళ్యాణ్ రాజకీయంగా మరింత రాటుదేలారు. రాజకీయంగా బలమైన ఉనికి చాటుకునే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఉభయగోదావరి జిల్లాల కంటే విశాఖలోనే పవన్ అభిమానులు ఎక్కువ. పవన్ వ్యక్తిత్వాన్ని సమర్థించే వారు ఎక్కువ. అందుకే విశాఖపట్నం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు పవన్ కళ్యాణ్. జనసేన తరఫున ఎక్కువమంది ఎమ్మెల్యేలు అయ్యారు కూడా ఈ జిల్లాల నుంచే. పార్టీ ఎటువంటి కార్యక్రమాలు మొదలుపెట్టినా విశాఖని ఎంపిక చేసుకుంటారు. సినీ రంగంతో పాటు రాజకీయ రంగాల్లో గుర్తింపు తీసుకొచ్చింది విశాఖ అని సగర్వంగా చెబుతుంటారు. తాజాగా సేనతో సేనాని పేరిట పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు కూడా విశాఖ నగరంలోనే నిర్వహించారు. మొత్తానికైతే పవన్ కళ్యాణ్ విశాఖ తో ఉన్న అనుబంధం ఈనాటిది కాదు. మూడు దశాబ్దాల కిందట నాటిది.

## పార్టీ దిశగా కవిత అడుగులు

హైదరాబాద్, సెప్టెంబర్ 3, కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇక స్వతంత్రంగా రాజకీయాలు చేయాలని నిర్ణయించుకున్నారు. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకోవడంతో ఆ పార్టీ ద్వారా వచ్చిన పదవులన్నింటినీ వదులుకోవాలని డిసైడయ్యారు. అందులో భాగంగా ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేయాలని అనుకుంటున్నారు. . కవిత ప్రస్తుతం నిజామాబాద్ స్థానిక సంస్థల నుంచి ఎమ్మెల్సీగా ఉన్నారు. కవిత పదవీ కాలం 2028 జనవరి నాలుగో తేదీ వరకూ ఉంది. రెండేళ్ల మూడు నెలల వరకూ పదవీ కాలం ఉంది. కవిత రాజీనామా చేస్తే ఉపఎన్నికలు ఖాయంగా జరుగుతాయని అనుకోవచ్చు. 2022లో జరిగిన నిజామాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కవిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని బలం ఉండటంతో పోటీకి ఎవరూ నిలబడలేకపోయారు. అంతకు ముందు అదే స్థానానికి 2020లో జరిగిన ఉపఎన్నికల్లో ఏకపక్షంగా గెలిచారు.ఇప్పుడు ఎమ్మెల్సీ పదవికి కవిత రాజీనామా చేస్తే మండలి చైర్మన్ వెంటనే ఆమోదించే అవకాశాలు ఉన్నాయి. అంటే ఆ స్థానం ఖాళీ అయిపోతుంది. రెండేళ్లకుపైగా పదవి కాలం ఉన్నందున ఎన్నికల సంఘం ఉపఎన్నిక నిర్వహిస్తుంది. ఆ ఎన్నికలో కవిత పోటీ చేసే అవకాశాలు ఉండకపోవచ్చు. కానీ బీఆర్ఎస్ పార్టీకి అడ్వాంటేజ్ తక్కువగా ఉంటుంది. ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీల బలాబలాల్లో పూర్తిగా మార్పు వచ్చింది. నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పట్టు కోల్పోయింది. బీఆర్ఎస్ అభ్యర్థి పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానంలో నిలిచారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు చాలా వరకూ పార్టీలు మారిపోయారు. బీజేపీ కాంగ్రెస్‌లలో చేరిపోయారు.

# ఎంగిలి బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మయవరకు



హైదరాబాద్, సెప్టెంబర్ 3, దసరా నవరాత్రులతో సమానంగా వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ప్రకృతితో మనిషికి ఉన్న సంబంధం విడదీయరానిది అని చాటిచెప్పే పండుగ ఇది. శరన్నవరాత్రుల్లో తొమ్మిది రోజులు తొమ్మిది అలంకారాల్లో అమ్మవారిని పూజించినట్టే.. 9 రూపాల్లో బతుకమ్మను పూజిస్తారు. ఏటా మహాలయ అమావాస్య రోజు ప్రారంభమై... అమావాస్య, పాడ్యమి, విదియ, తదియ, చవితి, పంచమి, షష్టి, సప్తమి, అష్టమి వరకూ 9 రోజులు జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రారంభమైన మర్నాటి నుంచి దసరా నవరాత్రులు మొదలవుతాయి.ఈ ఏడాది సెప్టెంబర్ 21 మహాలయ అమావాస్య నుంచి 30 దుర్గాష్టమి వరకూ వరకూ బతుకమ్మ జరుపుకుంటారు

మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ

మహాలయ అమావాస్య నుంచి బతుకమ్మ మొదలవుతుంది. ఈ రోజు పేర్చే పూలు ముందురోజు తీసుకొచ్చి వాడిపోకుండా నీళ్లలో వేసి మర్నాడు బతుకమ్మ పేర్చుతారు. మొదటి రోజు తమ పూర్వీకులకు అన్నదానం చేసిన తర్వాత బతుకమ్మ పేర్చుతారు..అందుకోసం ఎంగిలిపూల బతుకమ్మ అంటారు. ఈ రోజు బియ్యంతో కలిపి నువ్వులు, బియ్యం పిండి నైవేద్యంగా సమర్పిస్తారు.

రెండో రోజు అటుకుల బతుకమ్మ

దసరా నవరాత్రుల మొదటి రోజు...ఆశ్వయుజ మాసం మొదటి రోజున అటుకుల బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు తంగేడు, గునుగు, బంతిపూలు, చామంతి, గడ్డిపూలతో రెండు లైన్లలో బతుకమ్మను పేరుస్తారు. ఈ రోజు బెల్లం, అటుకులు నైవేద్యంగా సమర్పిస్తారు.

మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ

మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ జరుపుకుంటారు. ఈ రోజు చామంతి, మందారం, సీతమ్మ జడ, రామబాణం పూలు పేర్చి బతుకమ్మను అందంగా అలంకరిస్తారు. గౌరమ్మకు పూజలు చేసి అనంతరం దగ్గరున్న నీటిలో నిమజ్జనం చేస్తారు. ఈ రోజు ముద్దపప్పు, పాలు బెల్లంతో కలిపి నైవేద్యంగా సమర్పిస్తారు

నాల్గవ రోజు నాన బియ్యం బతుకమ్మ

ఆశ్వయుజ మాసం తదియ రోజు నాన బియ్యం బతుకమ్మను పేర్చుతారు. తంగేడు, గునుగు పూలతో పేర్చి గౌరమ్మను పెట్టి పూజిస్తారు. నానబెట్టిన బియ్యం, పాలు బెల్లం నివేదిస్తారు

ఐదవ రోజు అట్ల బతుకమ్మ

అశ్వయుజ మాసం చవితి రోజు అట్ల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు గౌరమ్మకు గోధుమ అట్లు లేదా బియ్యం పిండితో వేసిన దేసెలు నివేదిస్తారు

ఆరో రోజు అలిగిన బతుకమ్మ

ఆశ్వయుజ మాసం పంచమి రోజు అలిగిన బతుకమ్మను ఆరాధిస్తారు. ఈ రోజు బతుకమ్మ అలుగుతుందని..ఏమీ తినదని అంటారు. అందుకే నైవేద్యం సమర్పించరు.

ఏడో రోజు వేపకాయ బతుకమ్మ

ఆశ్వయుజ శుక్ల షష్టి బతుకమ్మ పండుగ ఏడో రోజు వేపకాయల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు బియ్యం పిండిని బాగా వేయించి వేప పండ్ల ఆకారంలో తయారు చేసి నివేదిస్తారు

ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ

ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం సప్తమి రోజు వెన్నముద్దల బతుకమ్మను పూజిస్తారు. ఈ రోజు నువ్వులు, వెన్న, నెయ్యి బెల్లం నివేదిస్తారు

ఆఖరి రోజు సద్దుల బతుకమ్మ

ఆశ్వయుజ శుక్ల అష్టమి... బతుకమ్మ పండుగలో చివరిరోజు సద్దుల బతుకమ్మ.ఈ రోజు ఊరూవాడా సంబురమే. గౌరమ్మను పూజించి చిన్నా పెద్దా ఆడిపాడి గౌరమ్మను సందడిగా తీసుకెళ్లి నిమజ్జనం చేస్తారు. ఈ రోజు 5 రకాల నైవేద్యాలు సమర్పిస్తారు.

## స్టీల్ ప్లాంట్ కోసం జలదీక్ష

విశాఖపట్నం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభు త్వ రంగంలో కొనసాగించాలని కోరుతూ ఏ.ఐ.ఎస్.ఎఫ్, ఏ.ఐ. వై.ఎఫ్, ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యు ఆధ్వ ర్యంలో జల దీక్ష జరిగింది.విశాఖ ఉక్కుకి సొంతగనుల కేటాయిం చాలని,తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.32 మంది ప్రాణ త్యాగంతో ఏర్పాటు చేసుకున్న విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ పరం చేయడాన్ని ఖండించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రజలకు విశాఖ స్టీల్ ప్లాంట్ ని ప్రభుత్వ రంగంలో కొనసాగిస్తామని హామీ ఇచ్చి ఈరోజు రాష్ట్ర ప్రజల ను మోసం చేసిందని, ఓ పక్క కేంద్ర మంత్రులు పార్లమెంట్లో స్టీల్ ప్లాంట్ ను ప్రవేట్ చేస్తామని చెప్పడం అందులో భాగంగానే 34 ఫర్నిస్ బ్లాక్ లను ప్రైవేట్ చెయ్యడం అలాగే 5000 మంది కార్మికులను తొలగించిందని అన్నారు.కానీ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే అల్లా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగు తుందని ఇప్పటికీ ప్రజలకు బూట కపు మాటలు చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు : హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్







హైదరాబాద్, సెప్టెంబర్ 03, 2025:ఈ నెల 6 వ తేదీన వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ నగరంలో నిర్వహించే నిమజ్జనానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు.

బుధవారం హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు, అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్,

హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, లతో కలిసి బాలాపూర్ గణేష్ నిమజ్జన శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

శోభాయాత్ర మార్గంలో కీలకమైన బాలా పూర్ , చార్మినార్ సర్కిల్, మోజమ్ జాహి మార్కెట్, తెలుగు తల్లి ఫ్లై ఓవర్ ఊరేగింపు మార్గాలను పరిశీలించి విగ్రహాలను తీసుకెళ్లే వాహనాలు, వాటి ఎత్తు ఆధారంగా

పోలీస్ కమిషనర్ పలు సూచనలు చేశారు. నెక్లెస్ రోడ్డు పీపుల్స్ ప్లాజా వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు.

విగ్రహాల ఊరేగింపులు, పోలీసు బందోబస్తు, వ్యర్థాల తొలగింపు, నిరంతర విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర వైద్యసేవలు తదితర అంశాల పై అధికారులు

తో మార్గమధ్యంలో ఆగుతూ చర్చించారు.

ఈ సందర్భంగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి వి ఆనంద్ మాట్లాడుతూ....

నగరంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతవాతవరణంలో జరిగేలా 30 వేల మంది పోలీస్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఖైరతాబాద్, బాలాపూర్ విఘ్నేశ్వరుల శోభాయాత్ర సకాలంలో పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ పెట్టామన్నారు.సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఏమైనా పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి అయ్యేలా చూస్తామని అన్నారు.

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ....

గ్రేటర్ హైదరాబాద్ నగరంలో 20 ప్రధాన లేక్ లతోపాటు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 72 కృత్రిమ కొలనులలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశామన్నారు.

నగరంలోని అన్ని ప్రధాన లేక్ లలో 134 స్థిర క్రేన్ లు, 259 మొబైల్ క్రేన్ లు ఏర్పాటు చేశామన్నారు. 56,187 టెంపరరీ లైట్లు ఏర్పాటు చేశామన్నారు.

హైడ్రా, పర్యాటకశాఖ సమన్వయంతో హుస్సేన్ సాగర్ లో 9 బోట్లను, DRF టీం లను, 200 గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామన్నారు. పోలీసు సహకారంతో 13 కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేశామన్నారు.

303.3 కిలోమీటర్ల మేర ప్రధాన ఊరేగింపు మార్గంలో గణేష్ విగ్రహాల నిమజ్జన ఊరేగింపు సజావుగా జరిగేందుకు 160 గణేష్ యాక్షన్ టీం లను డిప్లాయ్ చేశామన్నారు.

వేడుకల్లో పారిశుద్ధ్యత కు పెద్దపీట వేసేలా 14,486 మంది శానిటేషన్ వర్కర్స్ ను మూడు షిఫ్టులలో రోజుకు 24 గంటలు పని చేస్తున్నారని కమిషనర్ తెలిపారు. ఈ నెల 2 వ తేదీ వరకు వరకూ నగర వ్యాప్తంగా 1,21,905 గణేష్ ప్రతిమల నిమజ్జనం జరిగిందని .... ఈ నెల 6 వ తేదీన సుమారు 50 వేల విగ్రహాలు నిమజ్జనానికి వస్తాయని అంచనా వేస్తున్నట్లు కమిషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు. ఆ దిశగా అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు.

హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన మాట్లాడుతూ... హైదరాబాద్ జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో

గణేష్ నిమజ్జనం సజావుగా జరిగేలా చూస్తున్నట్లు తెలిపారు.

లిబాలాపూర్ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న పోలీస్ కమిషనర్

జీహెచ్ఎంసీ కమిషనర్, అధికారులులి

బాలాపూర్ గణేష్ నిమజ్జనం శోభాయాత్ర మార్గంను పరిశీలించే ముందు కమిషనర్ సివి ఆనంద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు,హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్,

హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన లు బాలాపూర్ గణేష్ ను దర్శించుకున్నారు.

వీరికి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి చైర్మన్ నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అధికారులకు నిర్వాహకులు స్వామి వారి కండువా వేసి, ప్రసాదం అందజేశారు.

బాలాపూర్ గణేష్ రూట్ మ్యాప్

కట్ట మైసమ్మ దేవాలయం కేశవగిరి చంద్రాయణగుట్ట ఎక్స్ రోడ్ మహబూబ్ నగర్ ఎక్స్ రోడ్ ఇంజన్ బౌలి అలియాబాద్ నాగుల్చింత JN హిమ్మత్‌పురా చార్మినార్ మదీనా ఎక్స్ రోడ్ అఫ్జల్ గుంజ్ MJ మార్కెట్ అబిడ్స్ GPO BJR విగ్రహం? బషీర్‌బాగ్ X రోడ్ లిబర్టీ అంబేద్కర్ విగ్రహం హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్)

ఖైరతాబాద్ గణేష్ రూట్ మ్యాప్

బడా గణేష్ పాత పిఎస్ సైఫాబాద్ ఇక్బాల్ మినార్ తెలుగు తల్లి అంబేద్కర్ విగ్రహం హుస్సేన్ సాగర్ (ట్యాంక్ బండ్)

# మీ వార్డులలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఎలా ఉన్నాయి?

### ఏర్పాట్లపై కార్పొరేటర్ లకు మేయర్, మేయర్ కార్యాలయం సిబ్బంది ఫోన్ ద్వారా ఆరా

### జీహెచ్ఎంసీ చేసిన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కార్పొరేటర్ లు



హైదరాబాద్, సెప్టెంబర్ 03, 2025:మీ వార్డులలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ఎలా ఉన్నాయి? అంటూ నగరంలోని కార్పొరేటర్ కు బుధవారం మేయర్ గద్వాల విజయలక్ష్మి, మేయర్ కార్యాలయం సిబ్బంది ఫోన్ చేసి ఆరా తీశారు.

గణేష్ ఉత్సవాలలో కీలకంగా వ్యవహరిస్తున్న జీహెచ్ఎంసీ

ఇప్పటికే నగర వ్యాప్తంగా గణేష్ ఉత్సవాలు, ఉత్సవాలలో కీలక ఘట్టమైన నిమజ్జనం సజావుగా జరిగేలా విస్తృత ఏర్పాట్లు చేసింది.

శానిటేషన్, లైటింగ్, నిమజ్జన శోభ యాత్ర మార్గాలలో రోడ్డు మరమ్మతులు , నిమజ్జన పాయింట్ లలో ఏర్పాట్లపై వివరాలు అడిగారు.

దాదాపు అందరు కార్పొరేటర్లు తమ వార్డుల పరిధిలో ఏర్పాట్లు బాగున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.

ఒకరిద్దరూ కార్పొరేటర్ లు తమ వార్డులలో నిమజ్జన ఊరేగింపు మార్గాలలో అక్కడక్కడ గుంతలు, కొన్ని చోట్ల ప్యాచ్ వర్క్, క్లీనింగ్ సమస్యలు ఉన్నాయని, చెట్ల కొమ్మల కత్తిరింపులు చేయాలని కోరారు.

కార్పొరేటర్ లు స్థానిక అధికారులతో సహకారంతో తమ వార్డులలో నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా చూడాలని మేయర్ విజ్ఞప్తి చేశారు.

జోనల్ కమిషనర్ లతో మేయర్ టెలీ కాన్ఫరెన్స్ .... పెండింగ్ పనుల సత్వర పూర్తికి ఆదేశం

స్పందించిన మేయర్ అన్ని జోనల్ కమిషనర్ లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పెండింగ్ పనులు ఏమైనా ఉంటే క్షేత్ర సిబ్బందిని పురమాయించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ లకు సూచించారు.

## ప్రాణం కాపాడిన పచ్చబొట్టు

మహబూబ్ నగర్, సెప్టెంబర్ 3, (న్యూస్ పల్స్) భూమి మీద నూకలు ఉంటే.. చావు చివరి అంచుదాక వెళ్ళినా సరే బతుకుదారు అంటారు పెద్దలు. ఇతడి విషయంలో కూడా అదే జరిగింది. అతడు తన చాతి మీద పొడిపించుకున్న నాయకుడి పచ్చబొట్టు ప్రాణాలు కాపాడింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజకీయాభిమానం ఒక్కోసారి ప్రాణాలు కూడా కాపాడుతుందని ఈ సంఘటన నిరూపించింది.ఉమ్మడి పాలమూరు జిల్లా వనపర్తి పట్టణంలో పీర్ల గుట్ట అనే ఓ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతానికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమకారుడు. పైగా ఇతడికి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అంటే ప్రాణం. అతని మీద ఉన్న ఇష్టంతో చాతి మీద పచ్చబొట్టు పొడిపించుకున్నారు. సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అని కూడా రాయించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న రమేష్.. భారత రాష్ట్ర సమితిలో కీలక కార్యకర్తగా పనిచేస్తున్నారు. కొంతకాలంగా రమేష్ హైదరాబాద్ లో ఉంటున్నారు. అక్కడ చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. సరిగ్గా మూడు రోజుల క్రితం వనపర్తి వచ్చారు. పీర్లగుట్ట ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తమ బంధువులు నివాసం ఉంటుంటే అక్కడికి వెళ్లారు. ఆదివారం వారు టిఫిన్ పెట్టడంతో తిన్నారు. ఆ తర్వాత ఒకసారి అస్వాస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు కదిలించినప్పటికీ చలనం లేకపోవడంతో చనిపోయారని భావించారు.రమేష్ చనిపోయాడని కుటుంబ సభ్యులందరూ బంధువులకు సమాచారం అందించారు. అందరూ వచ్చిన తర్వాత అంత్యక్రియలకు ఏర్పాట్లు చేశారు. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డికి కూడా చెప్పారు. రమేష్ గురించి నిరంజన్ రెడ్డికి తెలుసు కాబట్టి.. ఆయన అంత్యక్రియలకు హాజరు కావడానికి వచ్చారు. అయితే రమేష్ మృతదేహం పై తన పచ్చబొట్టు ఉండడాన్ని చూసి నిరంజన్ రెడ్డి చలించి పోయారు. అంతేకాదు రమేష్ శ్వాస తీసుకుంటున్నట్టు పచ్చబొట్టు ద్వారా నిరంజన్ రెడ్డికి అనిపించింది. వెంటనే అనుమానం వచ్చి.. రమేష్ మృతదేహం మీద ఉన్న పూలమాలలు మొత్తం తీయించారు. అతని పేరు పెట్టి పిలువగా కనురెప్పలు కదిలించినట్టు కనిపించింది. వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రికి తీసుకెళ్లిన గంట తర్వాత రమేష్ కళ్ళు తెరిచాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఆనందం వ్యక్తం చేశారు. మెరుగైన వైద్యం కోసం వనపర్తి నుంచి నిమ్స్ కు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు తెలుస్తోంది. ఇదే విషయాన్ని నిరంజన్ రెడ్డి తన అంతరంగికులతో చెప్పుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఈ సంఘటన తర్వాత రాజకీయాభిమానం కూడా ఒక్కోసారి ప్రాణాలు కాపాడుతుందని నిరూపితమైంది. నిరంజన్ రెడ్డి ఆ సమయానికి రాకపోతే.. రమేష్ చాతి మీద ఉన్న పచ్చబొట్టు చూడకపోతే.. అతడు బతికేవాడు కాదు. బతికి ఉండగానే చితిమంటల్లో కాలేవాడు. అందుకే అంటారు భూమి మీద నూకలు ఉంటే స్మశానం వెళ్ళినా సరే తిరిగి వస్తారని.. రమేష్ విషయంలో అదే నిరూపితమైంది. ఎందుకంటే అతడికి భూమ్మీద నూకలు ఉన్నాయి.



# స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన ధీరుడు దాదాభాయ్ నౌరోజీ

**-భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో నౌరోజీ ఒకరు**

**-నేడు ఈ స్వాతంత్ర్య సమరయోధుని జయంతి**



భారత జాతీయ కాంగ్రెస్ స్థాపించక ముందునుంచే స్వాతంత్ర్యం కోసం గళమెత్తిన ధీరుడు, స్వరాజ్య అనే పదం మొట్టమొదట వాడిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు దాదాభాయ్ నౌరోజీ.దాదాభాయ్ నౌరోజీ మంచి విద్యావేత్త, మేధావి, పత్తి వ్యాపారి, తొలితరం రాజకీయ, సామాజిక నాయకుడు. ఇతను 1892 నుండి 1895 వరకు పార్లమెంట్ సభ్యుడిగా యునైటెడ్ కింగ్‌డమ్ హౌస్ ఆఫ్ కామన్స్ లో కొనసాగాడు. ఇతను అలాంటి గౌరవం పొందిన మొదటి ఆసియా వ్యక్తి. ఈయన ను గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా అని అంటారు. నౌరోజీ భారత జాతీయ కాంగ్రెస్ వ్యవస్థాపకులలో ఒకడు. నౌరోజీ, ఎ. ఓ. హ్యూమ్, దిన్షా ఎదుల్జీ వాచాతో కలిసి భారత జాతీయ కాంగ్రెస్ ను స్థాపించాడు.1886 నుండి 1887 వరకు, 1893 నుండి 1894 వరకు మరియు 1906 నుండి 1907 వరకు మూడు సందర్భాలలో దాని అధ్యక్షుడిగా పనిచేశాడు.ఇతను రాసిన పుస్తకం పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా అనే పుస్తకం భారతదేశం నుండి బ్రిటన్ కు తరలిస్తున్న నిధుల గురించి మాట్లాడిన మొదటి పుస్తకం. భారతదేశంలో తొలితరం పారిశ్రామికవేత్తయైన జె.ఆర్.డి.టాటా లాంటి వారికి ఆయన మార్గదర్శి.నౌరోజీ 1825 సెప్టెంబరు 4 న, అప్పటి బొంబాయి రాష్ట్రంలోని నవసార (ప్రస్తుతం గుజరాత్) అనే ప్రాంతంలో ఒక పార్శీ కుటుంబంలో జన్మించాడు. అతని తండ్రి పలన్ జీదోరోజి జొరాష్ట్రియన్ మతపురోహితుడు. ఎల్ఫిన్ స్టోన్ పాఠశాలలో చదివాడు. బరోడా మహారాజు మూడవ శాయాజీరావు గైక్వాడ్ సహాయంతో కళాశాల విద్యనభ్యసించాడు. ఆయన 11 సంవత్సరాల వయసులో గుల్బాయిని వివాహం చేసుకున్నారు.తర్వాత తాను చదివిన కళాశాలలోనే గణిత శాస్త్రం, తత్వశాస్త్రం బోధించే ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.విద్యారంగంలో కొనసాగుతూనే వాణిజ్యంలోకి కూడా అడుగుపెట్టాడు. వ్యాపార నిమిత్తం 1855 లో ఇంగ్లండు వెళ్ళిన నౌరోజీ భారతదేశపు స్థితిగతులను ఆంగ్లేయులకు విడమరిచి చెప్పాడు. అక్కడ కొంతమంది భాగస్వాములతో కలిసి కామా అండ్ కంపెనీ అనే సంస్థను ప్రారంభించాడు. ఆ కాలంలో బ్రిటన్ లో తొలి భారతీయ కంపెనీ అదే. ఆ కంపెనీ మద్యం, నల్లమందు వ్యాపారం చేస్తుండటంతో కొద్దికాలానికి అందులోనుంచి బయటకు వచ్చాడు. 1859 లో తానే స్వంతంగా దాదాభాయి నౌరోజీ కాటన్ ట్రేడింగ్ కంపెనీని ప్రారంభించాడు. ఆ బాధ్యతలు నిర్వహిస్తూనే లండన్ యూనివర్శిటీ కళాశాలలో గుజరాతీ ఆచార్యుడిగా నియమితుడయ్యాడు.భారతదేశపు రాజకీయాలు, సంస్కృతి, సాహిత్యం మొదలైన విషయాలు చర్చించేందుకు లండన్ ఇండియన్ సొసైటీని ప్రారంభించాడు. భారతీయులు పడుతున్న కష్టాలు గురించి తెలుసుకునేందుకు ఈస్టిండియా అసోసియేషన్ ఏర్పాటు చేశాడు. ఈ సంఘాల ద్వారా భారతీయులు పడుతున్న కష్టాలను గురించి ఆంగ్లేయులపై ఒత్తిడి తేవాలని అతని ఆలోచన. వివిధ సంఘాలను ఏకం చేసి 1885 లో భారత జాతీయ కాంగ్రెస్ ని ప్రారంభించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాడు. దానికి మూడు సార్లు అధ్యక్షుడిగా పనిచేశాడు.ఒక కుటుంబంలో సమస్య వస్తే పిల్లలు తండ్రి వైపు ఎలా చూస్తారో, భారతదేశానికి సమస్య వస్తే అతని వైపు చూస్తుందని గాంధీ నౌరోజీని ప్రశంసించాడు.1892 లో నౌరోజీ లండన్ వెళ్ళి అక్కడి లిబరల్ పార్టీ తరపున పార్లమెంటుకు ఎన్నికయ్యాడు. అలా ఎన్నికైన తొలి భారతీయుడు. పార్లమెంటులో భారతీయుల స్థితిగతులను గురించి వివరిస్తూ, అక్కడి వారికి స్వయంప్రతిపత్తి కలిగించాలని తన గళం వినిపించాడు. బ్రిటన్ భారతదేశం నుంచి సంపదను తరలించుకుపోతూ దేశాన్ని ఎలా దివాలా తీయిస్తుందో ఒక పుస్తకం రాశాడు. ఆ ప్రభావంతో ఆంగ్లేయ ప్రభుత్వం భారత్ లో పరిపాలనా సంస్కరణలు చేపట్టింది. కాంగ్రెస్ లో రెండు వర్గాలుగా ఉన్న అతివాదులు, మితవాదులకు ఇష్టమైన వ్యక్తిగా పేరు పొందాడు. బాలగంగాధర తిలక్, గోపాలకృష్ణ గోఖలే లకు రాజకీయ గురువు.ఇతను 1917 జూన్ 30 న 91 ఏండ్ల వయసులో బొంబాయిలో మరణించాడు. నౌరోజీకి భారతదేశంలో.. యునైటెడ్ కింగ్‌డమ్ రెండింటిలోనూ మరణానంతరం గుర్తింపు లభించింది. 2014లో బ్రిటిష్ ప్రభుత్వం దాదాభాయ్ నౌరోజీ అవార్డులను ప్రవేశపెట్టింది, దీనిని యూకే-భారతదేశ సంబంధాలకు చేసిన కృషిని గౌరవించటానికి ఏర్పాటు చేసింది.ఇండియా పోస్ట్ 1963,1997, 2017లో ఆయన ఫోటోతో పోస్టల్ స్టాంపులను విడుదల చేసి ఆయనను స్మరించుకుంది.

# రేవంత్ మైండ్ గేమ్



హైదరాబాద్, సెప్టెంబర్ 3, తెలంగాణ కాంగ్రెస్ మాత్రం ఒక విషయంలో రాజకీయ చతరతను చాటింది. వ్యూహాత్మకంగా ఎత్తుగడ వేసింది. ముఖ్యంగా రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించడం రెండు పార్టీలను ఇరకాటంలోకి నెట్టడమేనంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమకు ప్రత్యర్థి పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలను ఇబ్బందుల్లోకి నెట్టేందుకు మాత్రమే సీబీఐకి కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను అప్పగించారన్నది వాస్తవం. కాళేశ్వరం ప్రాజెక్టు లో జరిగిన అక్రమాలపై మరింత లోతుగా దర్యాప్తు చేసేందుకు సీబీఐకి అప్పగించాలని శాసనసభ నిర్ణయించినా ముందుగా ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు కూడా సీబీఐకి అప్పగించాలని డిసైడ్ అయి శాసనసభలో చర్చ పెట్టి తీర్మానం చేశారు ఎవరు అవునన్నా కాదన్నా తెలంగాణలో ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్. దానిని నేరుగా రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలచేత విచారణ చేయించి చర్యలు తీసుకుంటే, ఒకవేళ కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై కేసీఆర్ ను అరెస్ట్ చేయడానికి సిద్ధమయితే అది కాంగ్రెస్ ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం జరుగుతుంది. బీఆర్ఎస్ కు సానుభూతి పెరుగుతుంది. లక్షా నలభై ఏడు వేల కోట్ల రూపాయలు వ్యయం చేసి నిర్మించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించినా చుక్క నీరు అందకపోగా, మేడిగడ్డ కూలిపోయిందన్న రాజకీయ విమర్శల వరకూ కాంగ్రెస్ చేయవచ్చు. అదే చర్యలకు దిగితే అది కారు పార్టీకి సానుభూతిగా మారి తమకు రాజకీయంగా ఇబ్బందులు ఎదురవుతాయి. అదేసమయంలో బీజేపీ కోర్టులోకి బంతి నెట్టాలని కూడా కాంగ్రెస్ చేసిన ప్రయత్నంగా కనిపిస్తుంది. సీబీఐ విచారణ అంటే అది కేంద్ర ప్రభుత్వం అధినంలో ఉంటుంది. సీబీఐ అంటే కేంద్రం చెప్పినట్లే నడుస్తుందని, దాని జేబు సంస్థ అని కూడా చాలా మంది నమ్ముతారు. అందుకోసమే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను కేంద్రం కోర్టులోకి నెట్టేశారు. సీబీఐ విచారణ అంటే సుదీర్ఘకాలం సాగుతుంది. ఈ విషయం అనేక కేసుల్లో వెల్లడియిందిం. ఈ కేసులో సీబీఐ విచారణలో ఆలస్యం జరిగితే అది బీజేపీ పై కూడా విమర్శలు చేయడానికి ఉపయోగపడుతుంది. అందుకోసమే తన చేతికి మట్టి అంటకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై విచారణను సీబీఐకి అప్పగించారన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. అయితే కాంగ్రెస్ చేసే విమర్శలను, సీబీఐ విచారణను జనం నమ్ముతారా? లేదా? అన్నది పక్కన పెడితే హస్తం పార్టీకి జరిగే రాజకీయ నష్టం మాత్రం తక్కువగా ఉండటానికే ఈ నిర్ణయం తీసుకున్నారన్న విషయం స్పష్టంగా అర్థమవుతుంది. మరొకవైపు బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు కూడా రేవంత్ రెడ్డి ఈ నిర్ణయంతో చెక్ పెట్టినట్లయింది మరొకవైపు కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పరిధిలో ఉన్న 7,072 అవినీతి కేసుల విచారణ పలు కోర్టుల్లో పెండింగ్ లో ఉందని కేంద్ర నిఘా కమిషన్ తన వార్షిక నివేదికలో వెల్లడించింది. దీనిలో 379 కేసులు ఇరవై ఏళ్లకు పైగా పెండింగ్ లో ఉండటం గమనార్హం. విడుదల చేసిన ఈ నివేదిక ప్రకారం.. గతేడాది డిసెంబరు 31 నాటికి 1,506 కేసులు మూడేళ్లలోపు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొంది. ఇది ఎంతగానో ఆందోళన కలిగించే విషయమని కేంద్ర నిఘా కమిషన్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం సీబీఐకి అప్పగించడంతో ఈ కేసు కూడా ఏళ్లు పట్టే అవకాశముందని అర్థమవుతుంది. దీంతో కాళేశ్వరం కేసులో మళ్లీ ఎన్నికల వరకూ ఏమీ తేలే అవకాశం మాత్రం లేదనే చెప్పాలి.

**కేంద్రం ఒప్పుకుంటేనే**

కాశేశ్వరం ప్రాజెక్టుపై విచారణ చేపట్టేందుకు సీబీఐకి అవకాశముంటుందా? అన్న ప్రశ్నకు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి.వి. లక్ష్మీనారాయణ తన అభిప్రాయాన్నితెలిపారు.కాళేశ్వరం లో పాత్ర ఉన్నది రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమేనని, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులను విచారించే అధికారం సీబీఐ కి ఉండదని లక్ష్మీనారాయణ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సెక్షన్ 6 నోటిఫికేషన్ ఇచ్చినంత మాత్రాన సీబీఐ విచారణ చేపట్టలేదని ఆయన పేర్కొన్నారు. చి... కేంద్రం కూడా అందుకు ఒప్పుకోవాలని, ఒప్పుకుంటూ కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ జారీ చేస్తేనే సీబీఐ కి అనుమతి వచ్చినట్లుగా భావించాలని లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ఇచ్చే సాధారణ అంగీకారం వల్ల సీబీఐ కేసు విచారణ చేపట్టడం సాధ్యం కాదని, సుగాలి ప్రీతి విషయంలో కూడా అదే జరిగిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నోటిఫికేషన్ ఇచ్చినా.. కేంద్రం సెక్షన్ 5 నోటిఫికేషన్ ఇంకా ఇవ్వలేదు కాబట్టే కేసు నిలిచిపోయిందని లక్ష్మీనారాయణ చెప్పారు.

# బాలాపూర్ విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్.



హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్,
రాచకొండ సీపీ సుధీర్ బాబు,
అదనపు సిపి విక్రమ్ సింగ్ మాన్, హైడ్రా కమిషనర్
ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్
సిపి జోయల్ డేవిడ్,
హైదరాబాద్ కలెక్టర్ హరిచందన దాసరి, లతో
కలిసి సందర్శన.
స్వాగతం పలికిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి
చైర్మన్ నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు.
దర్శన అనంతరం బాలాపూర్ గణేష్ నిమజ్జనం
శోభాయాత్ర మార్గంను క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్న
పోలీస్ కమిషనర్ సివి ఆనంద్, జీహెచ్ఎంసీ



కమిషనర్ ఆర్ వి కర్ణన్, రాచకొండ సీపీ సుధీర్ బాబు,హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాథ్, హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిడ్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన

# కేసీఆర్.. రూట్ అంతే



హైదరాబాద్, సెప్టెంబర్ 3, "పార్టీ గీత దాటితే? బహిష్కరణ తప్పదు." ఇదే గత రెండు దశాబ్దాలుగా బీఆర్ఎస్ అనుసరించిన నిబంధన ఈ పార్టీ, బీఆర్ఎస్‌గా మారకముందే టీఆర్ఎస్‌గా ఉన్నప్పటి నుంచే?క్రమశిక్షణ విషయంలో ఒక్క అడుగు కూడా వెనక్కు తగ్గలేదు.

గతంలో గాదె ఇన్నయ్య ? నేరుగా బహిష్కరణ.విజయశాంతి ? పార్టీకి వ్యతిరేక వ్యాఖ్యలు? వెంటనే వేటు.ఆలె నరేంద్ర ? హైకమాండ్ ఆదేశం ? వెంటనే ఎక్స్‌పెల్.భూపతి రెడ్డి ? బహిష్కరణ.2021లో ఈటల రాజేందర్ ? నేరుగా వేటు.ఈ ఉదాహరణలన్నీ ఒకే సందేశం ఇస్తాయి: "క్రమశిక్షణ అంటే క్రమశిక్షణే. ఎవరికీ మినహాయింపు లేదు." కానీ ఈసారి మాత్రం ఆ నియమంలో మినహాయింపు కనిపిస్తోంది. ఎందుకంటే? పార్టీ అధినేత కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విషయంలో? నేరుగా బహిష్కరణ కాకుండా ? సస్పెన్షన్. ఇదే ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.తీహార్ జైలు నుంచి బయటకొచ్చాక కవిత కొంతకాలం లో ప్రొఫైల్. కానీ 2025లో ? ఆమె పూర్తిగా పొలిటికల్ రీఎంట్రీ ఇచ్చారు. అదీ ? వరుస షాకులతో. షాక్ 1 ? బహిరంగ లేఖ.పార్టీ ఆవిర్భావ దినోత్స వాలపై నేరుగా విమర్శ. "కేడర్ అసంతృప్తిగా ఉంది" అంటూ కేసీఆర్‌కే బహిరంగ లేఖ రాయడం. అంతేకాదు? "కేసీఆర్ దేవుడే? కానీ చుట్టూ దెయ్యాలు" అన్న వ్యాఖ్య.షాక్ 2 ? కేటీఆర్‌పై కౌంటర్. కేటీఆర్ "ఇంటర్నల్ మ్యాటర్స్ బయటికి తీసుకురావొద్దు" అన్న వెంటనే? కవిత స్పందన: "వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చేయాల్సిన పనులు చేయాలి. కేవలం ట్వీట్లు సరిపోవు." ఈ వ్యాఖ్య సూటిగా పార్టీ నంబర్ 2ని టార్గెట్ చేసింది.షాక్ 3 ? కాళేశ్వరం విచారణ నోటీసులపై ధర్నా. పార్టీ దూరంగా ఉంటే? కవిత ఇందిరాపార్క్‌లో బహిరంగంగా ధర్నా చేశారు. షాక్ 4 ? కేటీఆర్ ఏసీబీ విచారణ ? కవిత జగిత్యాల పర్యటన. ఒకే రోజు, వేరు వేరు సందేశాలు.ఇది కేడర్‌లో "సింబాలిక్ స్ప్లిట్"గా మారింది. షాక్ 5 ? తీన్మార్ మల్లన్న వివాదం. బీసీ రిజర్వేషన్ల సభలో మల్లన్న చేసిన వ్యాఖ్యలకు నేరుగా వార్నింగ్. మండలి చైర్మన్‌కు లేఖ రాసి చర్యలు కోరడం. పార్టీ అయితే? నిశ్శబ్దం.షాక్ 6 ? రెండు సభలు, ఒకే రోజు. జులై 26: ఉప్పల్‌లో కేటీఆర్ బీఆర్ఎస్ సభ, కొంపల్లిలో కవిత జాగృతి సభ. ఒకేరోజు, రెండు వేదికలు ? కేడర్ అయోమయానికి గురయ్యారు.షాక్ 7 ? బీసీ సాధన దీక్ష. బీఆర్ఎస్‌తో సంబంధం లేకుండా, స్వతంత్రంగా దీక్ష. "జై బీసీ, జై జాగృతి" నినాదాలు.షాక్ 8 ? కాళేశ్వరం బాంబు. హరీష్ రావు, సంతోష్ రావుల వల్లే అవినీతి మరక అంటిందని ఆరోపణ."నా తండ్రిపై సీబీఐ విచారణనా?" అంటూ కవిత సంచలన వ్యాఖ్య.ఈ వరుస షాకులన్నీ ఒకే సందేశం ఇచ్చాయి: కవిత ఇప్పుడు కేవలం పార్టీ నాయకురాలు కాదు.స్వతంత్ర రాజకీయ సెంటర్ ఆఫ్ పవర్. ఇప్పుడు ప్రధాన ప్రశ్న: కవిత నెక్స్ట్ స్టెప్ ఏంటి?... మూడు మార్గాలు చర్చలో ఉన్నాయి.జాగృతి కార్డు.తెలంగాణ జాగృతి ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు అనుబంధంగానే ఉంది. కానీ ఇప్పుడు అది స్వతంత్ర వేదికగా మారే అవకాశం ఉంది. జాగృతిని పార్టీగా మార్చే ప్రయత్నం?.. లేదా బలమైన ప్రెషర్ గ్రూప్‌గా నిలబెట్టే ప్రయత్నమా?కాంగ్రెస్ దగ్గరితనం. గత కొన్ని నెలలుగా కాంగ్రెస్ నేతలతో ఆమెకు పరోక్షంగా సమన్వయం ఉన్నట్టుగా చర్చలు. కవిత ? కాంగ్రెస్ కలయిక? ఇది రాజకీయంగా షాకింగ్ అయినా? అసాధ్యం కాదు.స్వతంత్ర దారి. ప్రత్యేకంగా బీసీ రిజర్వేషన్ల కార్డు తీసుకుని? "జై బీసీ ? జై జాగృతి" అనే నినాదాలతో కొత్త ప్లాట్‌ఫార్మ్. ఇది మైనార్టీ, దళిత, బీసీ ఓటర్లలో కొత్త కలయికకు దారితీయొచ్చు.మొత్తం మీద? 2025 సంవత్సరం బీఆర్ఎస్‌కి కవిత కల్లోలనామ సంవత్సరంగా మారిపోయింది.క్రమశిక్షణలో కఠినమైన పార్టీ? ఈసారి సస్పెన్షన్ వరకు మాత్రమే వెళ్ళడం ? అదే పెద్ద రాజకీయ సందేశం. ఇక అసలు సస్పెన్స్ ఒక్కటే మిగిలింది? "కవిత ఎటు దారి తీస్తుంది?"జాగృతి దారినా?కాంగ్రెస్ దగ్గరితనమా?లేదా? కొత్త పార్టీనా?ఏదైతేనేం? కవిత నిర్ణయం? తెలంగాణ రాజకీయ సమీకరణాలను మార్చే స్థాయిలో ఉండనుంది

## రెండు ఎద్దులపై చిరుత దాడి...భయాందోళనలో గ్రామస్తులు.

నిర్మల్ తానూర్ మండలం మొగిలి గ్రామ శివారులో రెండు ఎద్దులపై చిరుతపులి దాడి చేసి చంపేసింది... మసల్గా తాండకు చెందిన దేవిదాస్ జాదవ్ అనే రైతుకు చెందిన ఎడ్లు తన చేనులో కట్టేశాడు. తెల్లవారుజాము సమయంలో చేనులో ఎడ్లు చనిపోయి కనిపించాయి. ఘటన స్థలంలో చిరుతపులి పాద ముద్రలు గమనించి చిరుత దాడి చేసినట్లు గుర్తించారు. ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు రైతు తెలిపారు. రూ. 1.50లక్షల మేర నష్టం వాటిల్లిందని తెలిపారు. చిరుతపులి సంచారంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

## ట్విట్టర్ లో మోడీ తర్వాత జూనియరే...

హైదరాబాద్, సెప్టెంబర్ 3, అప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి హైదరాబాద్ వచ్చారు. పార్టీకి సంబంధించిన మీటింగ్ నిర్వహించారు. ఆ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ ను కలుసుకున్నారు. ఆయనతో చాలాసేపు మాట్లాడారు. అప్పట్లో ఈ చర్చ సంచలనం కలిగించింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేస్తారని వార్తలు కూడా వచ్చాయి. కానీ అవి అంతటితోనే ఆగిపోయాయి. అయితే ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా నేషనల్ వైడ్ సెలబ్రిటీ అయిపోయారు. అంతేకాదు నరేంద్ర మోడీ తర్వాత స్థానాన్ని ఆక్రమించారు.ఇటీవల ఓ ఎమ్మెల్యే జూనియర్ ఎన్టీఆర్ మీద తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో.. ఆయన గురించి చర్చ జరిగింది. ఒకానొక దశలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి.. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు.. ఆ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ గురించి తీవ్రస్థాయిలో చర్చ జరిగింది. వైసిపి ఈ గొడవ మీద పెట్రోల్ పోసింది. ఫలితంగా కొద్దిరోజులపాటు మీడియాలో చర్చనీయాంశంగా మారింది. జాతీయ మీడియా సంస్థలు ఈ వార్తకు విపరీతమైన ప్రయారిటీ ఇచ్చాయి. ఎందుకంటే అప్పటికే వార్ సినిమా విడుదలైన నేపథ్యంలో.. నేషనల్ మీడియా ఎక్కువగా ఈ విషయం మీద ఫోకస్ చేసింది.జరిగిన గొడవను పక్కనపెడితే ఈ వ్యవహారం వల్ల జూనియర్ ఎన్టీఆర్ ఒకసారిగా నేషనల్ లెవెల్ లో సెలబ్రిటీ అయిపోయారు. ట్విట్టర్ వేదికగా ఆగస్టు నెలలో మనదేశంలో అత్యధికంగా చర్చించుకున్న ప్రముఖుల జాబితాలో నరేంద్ర మోడీ ఫస్ట్ ప్లేస్ లో నిలిచారు. ఇక జూలైలో మూడో స్థానంలో ఉన్న జూనియర్ ఎన్టీఆర్.. ఆగస్టు నెలలో రెండవ స్థానానికి వచ్చారు. ఆగస్టు ఒకటి నుంచి 31 వరకు ఎక్స్ సమాచారాన్ని.. దేశంలో ఉన్న యూజర్ల పోస్టులను లెక్కలోకి తీసుకుంటే ఈ ర్యాంకులు ఇచ్చినట్టు తెలుస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ తర్వాత తమిళ హీరో విజయ్.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. టీమిండియా ఆటగాడు గిల్.. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ.. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ.. టాలీవుడ్ నటుడు మహేష్ బాబు.. లెజెండరీ క్రికెటర్ ధోని.. తమిళ దిగ్గజ కథానాయకుడు రజనీకాంత్ అన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ఏకంగా ట్విట్టర్లో నరేంద్ర మోడీ తర్వాత స్థానంలో నిలవడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వరంగల్ లో గార్మెంట్స్ ప్రొడక్షన్ షురూ

వరంగల్, సెప్టెంబర్2, వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ తన ఉత్పత్తి ప్రారంభించింది. రోజుకు 1.1 మిలియన్ పిల్లల దుస్తులు తయారు చేయగల సామర్థ్యం దీని సొంతం. త్వరలోనే పూర్తి స్థాయి ఉత్పత్తికి చేరుకుంటామని కంపెనీ యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో కంపెనీ కొత్త మార్కెట్లపై దృష్టి సారించి, రిటైల్ స్టోర్లను ప్రారంభించాలని భావిస్తోంది. అలానే తెలంగాణలో మరో చోట కిటెక్స్ రెండో ప్లాంట్ ఏర్పాటుకు రెడీగా ఉంది.

వరంగల్ జిల్లాలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్‌లో పార్క్‌లో ఏర్పాటు చేసిన కేరళకు చెందిన కిటెక్స్ గార్మెంట్స్ ఉత్పత్తిని ప్రారంభించింది. కిటెక్స్ అప్పారెల్ పార్క్స్ అనే అనుబంధ సంస్థ ఈ యూనిట్‌ను నిర్వహిస్తోంది. తెలంగాణలో రెండు పెద్ద ప్రాజెక్టులను కిటెక్స్ ప్రతిపాదించింది. వీటిల్లో ఇది ఒకటి. ఇక వరంగల్‌లో ఏర్పాటు చేసిన కిటెక్స్ యూనిట్ రోజుకు 1.1 మిలియన్ రెడీమేడ్ పిల్లల దుస్తులను ఉత్పత్తి చేయగలదు. ఈ యూనిట్‌కు సంబంధించిన అన్ని కార్యకలాపాలను దాదాపుగా ప్రారంభించామని మేనేజింగ్ డైరెక్టర్ సాబు ఎం. జాకబ్ తెలిపారు.అలానే రానున్న రెండు మూడు నెలల్లోనే పూర్తిస్థాయిలో ఉత్పత్తి సామర్థ్యానికి చేరుకుంటామని జాకబ్ ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్త మార్కెట్లపై దృష్టి పెట్టడానికి కిటెక్స్ నయా వ్యూహం రూపొందిస్తోంది. భారతదేశంలో రిటైల్ స్టోర్లను, ఫ్రాంచైజ్ కార్యకలాపాలను ప్రారంభించాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో కొత్త యూనిట్ చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని జాకబ్ తెలిపారు.గత సంవత్సరం వరకు కిటెక్స్ తన ఉత్పత్తులన్నింటినీ అమెరికాకు ఎగుమతి చేసేది. అయితే ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయా దేశాల మీద సుంకాల మోత మోగిస్తోన్న సంగతి తెలిసిందే. దీని వల్ల కిటెక్స్ కంపెనీ తన ఎగుమతులను ఇతర దేశాలకు విస్తరించాలని నిర్ణయించుకుంది. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతులు 92 శాతానికి పడిపోయాయని జాకబ్ తెలిపారు. కిటెక్స్ ఇప్పుడు యూరప్‌లోని వినియోగదారులను ఆకర్షిస్తోంది. యూకే, రష్యా వంటి దేశాలను కూడా కొత్త మార్కెట్లుగా పరిశీలిస్తున్నామని జాకబ్ చెప్పారు.కిటెక్స్ 2024-25 వార్షిక నివేదిక ప్రకారం కంపెనీ.. ప్రస్తుతం రోజుకు 4,32,000 దుస్తులు తయారు చేసే సామర్థ్యం కలిగి ఉంది. అలానే కిటెక్స్ తెలంగాణలో రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉంది. ప్రస్తుతం రెండో ఇంటిగ్రేటెడ్ ప్లాంట్ భూమి రిజిస్ట్రేషన్ కోసం కంపెనీ ఎదురు చూస్తోంది. ఈ ప్లాంట్ హైదరాబాద్ సమీపంలోని సీతారాంపూర్‌లో ఉంది. 2023 సెప్టెంబర్‌లో ఇక్కడ భూమి పూజ చేశారు. 250 ఎకరాల భూమికి డబ్బులు చెల్లించినప్పటికీ ఇంకా భూమి రిజిస్ట్రేషన్ కాలేదు. అయితే త్వరలోనే ఈ సమస్యలు పరిష్కారం అవుతాయిన జాకబ్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అలానే సీతారాంపూర్ ప్లాంట్ 2026, డిసెంబర్ నాటికి పూర్తవుతుందని.. ఇది రోజుకు 1.2 మిలియన్ దుస్తులు తయారు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉండబోతుందని ఆయన తెలిపారు. కిటెక్స్ తెలంగాణాలో రూ. 3,000 కోట్ల పెట్టుబడులు పెడుతున్నట్లు ఇదివరకే ప్రకటించింది. అయితే, వార్షిక నివేదికలో ఈ మొత్తాన్ని రూ. 3,550 కోట్లకు పెంచారు.వరంగల్ జిల్లాలోని శాయంపేట హవేలీలో బీఆర్ఎస్ పాలన కాలంలో అనగా 2017లో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. దాదాపు రూ.1,350 కోట్లతో 1,150 ఎకరాల్లో ఈ పార్కు పనులు ప్రారంభం అయ్యాయి. అనంతరం సుమారు 22 కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోగా.. వీటిల్లో చిన్న పిల్లల దుస్తుల తయారీకి సంబంధించిన కిటెక్స్ గార్మెంట్స్ కంపెనీ కూడా ఉంది. ఇది 1,200 కోట్ల రూపాయల వ్యయంతో 187 ఎకరాల్లో పిల్లల దుస్తుల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసింది. ఇప్పుడు ఉత్పత్తిని కూడా ప్రారంభించింది.

# ఈ నెల 7 న శ్రీశైలం గుడి మూసివేత,

# 8న తిరిగి స్వామి దర్శనం ప్రారంభం

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ ద్వారాలను ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 1.00 గంట నుంచి ఎనిమిదో తేదీ ఉదయం 5 గంటల వరకు మూసివేస్తున్నట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. చంద్రగ్రహణం కారణంగా 7 వ తేది న స్వామి స్పర్శ దర్శనం పూర్తిగా నిలుపుదల చేసినట్టు ఆయన తెలిపారు. ఆలయంలోని అన్ని ఆర్జిత సేవలు, పరోక్ష సేవలు, ఆదిదంపతుల కళ్యాణోత్సవం పూర్తిగా నిలిపివేశారు. ఆరోజున అలంకార దర్శనం మాత్రమే భక్తులందరికీ అవకాశం . సాక్షి గణపతి, హఠ కేశ్వరం, పాల ధార, పంచదార, శిఖ రేశ్వరం, తదితర పరివారా ఆలయ ద్వారాలను కూడా మూసివేస్తారు. సెప్టెంబర్ 8 న ఉదయం ఐదు గంటలకు ఆలయ ద్వారాలను తెరిచి, ఆలయ శుద్ధి సంప్రోక్షణ జరిపించిన తర్వాత ప్రాతః కాలం పూజలు ప్రారంభిస్తారు. అనంతరం ఉదయం 7:30 గంటల నుంచి శ్రీ స్వామి అమ్మవార్ల కు మంగళ హారతులు జరిపిస్తారు. మంగళ హారతుల సమయం నుంచి అనగా ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2.15 గంటల వరకు స్వామి అలంకార దర్శనం కల్పిస్తారు. సెప్టెంబర్ 8 వ తేదీ నాటికి ఆన్ లైన్ లో స్వామి స్పర్శ దర్శనం, , విరామ దర్శనం టికెట్లు పొందిన భక్తులకు మధ్యాహ్నం 2.15 గంటల నుంచి 4 గంటల వరకు శ్రీ స్వామి స్పర్శ దర్శనం కల్పిస్తారు. తిరిగి సాయంకాలం ఐదున్నర గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు అలంకార దర్శనాలు కొనసాగుతాయి.

## గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**- తరగతి గదుల్లో తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే..**

**- కిచెన్ షెడ్ లో వండుతున్న వంటలను పరిశీలించిన ఎమ్మెల్యే.**

**.- స్టోర్ రూమ్ లో కందిపప్పు, వంట నూనె, ఇతర వంట సామగ్రిని పరిశీలించిన ఎమ్మెల్యే.**

**.- విద్యార్థుల సమస్యలను ఐటీడీఏ పీవో కు ఫోన్ లైన్లో వివరించిన ఎమ్మెల్యే**




జయశంకర్ భూపాలపల్లి. భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతీ తరగతి గదిని ఎమ్మెల్యే తిరుగుతూ విద్యార్థుల వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు తమ సమస్యలను చెప్పుకున్నారు. గత పదేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ పని చేయడం లేదని కొత్త ఆర్వో ప్లాంట్ కావాలని, వేడి నీటి కొరకు గ్లీజర్, మూడు నెలల నుండి కాస్మోటిక్ సామాగ్రి ఇవ్వడం లేదని, డిజిటల్ క్లాస్ రూమ్స్ కావాలని, క్రీడా సామాగ్రి, దోమలు రాకుండా కిటికీలకు మెష్ డోర్లు ఏర్పాటు చేయాలని, ఫ్యాన్లు కూడా సరిగా తిరగడం లేదని తదితర సమస్యలను ఎమ్మెల్యేకు విద్యార్థులు తెలిపారు. సమస్యలను విన్న ఎమ్మెల్యే వెంటనే ఏటూరునాగారం ఐటిడిఏ పీఓకు ఫోన్ చేసి సమస్యలను వివరించారు. సమస్యలను వీలైనంత త్వరగా ఎస్టిమేట్స్ వేసి పనులను ప్రారంభించి పూర్తయ్యేలా చూడాలని కోరారు. విద్యార్థుల వసతి గృహాన్ని పక్కనున్న భవనంలోకి మార్చాలని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు.



అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఒకడు ఉండాలి వీడు వాడే..?

## సంతోష్ రావు ధన దాహానికి అడ్డు అదుపు లేదు.!

## ప్రెస్ మీట్‌లో కల్వకుంట్ల కవిత బాంబులు

హైదరాబాద్ టార్చర్ చేసింది సంతోష్ చెడ్డ పేరు మాత్రం కేటీఆర్ కువీరు ఇద్దరు మేక వన్నె పులులు..హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్ ను మేనేజ్ చేస్తారు.750 కోట్ల విల్లా ఎక్కడిది తనికి? తెలంగాణ రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ, కేసీఆర్ మరో మేనల్లుడు అయిన జోగినపల్లి సంతోష్ కుమార్ మీద కూడా కల్వకుంట్ల కవిత తీవ్ర ఆరోపణలు గుప్పించారు. సంతోష్ రావు దన దాహానికి అడ్డు అదుపు లేదు. సిరిసిల్ల ఇసుక లారీ కేసులో దళితులను టార్చర్ చేసింది సంతోష్, చెడ్డ పేరు మాత్రం కేటీఆర్ కు ఇచ్చారు. ముందులో మంచింగ్ చేయడానికి ఒకడు ఉండాలి వీడు వాడే. అంటూ కవిత తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు.సంతోష్‌కు ఎమ్మెల్యే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అనుచరుడు. ఇప్పుడు షాట్. ఇది నాకు చెప్పింది పల్లా రాజేశ్వర్ రెడ్డి. 750 కోట్ల విల్లా ఎక్కడిదితనికి? నవీన్ రావు ఎమ్మెల్సీకి పదవి ఎలా వచ్చింది..సంతోష్ వాళ్ళ. హరీష్ రావు, సంతోష్ రావులు తలో వర్గం మేంటేయిన్ చేస్తూ కాంగ్రెస్, బీజేపీ లతో కుమ్మక్కు అయి బిఆర్ఎస్ ఓడిపోయేలా చేశారు. చివరకు కెసిఆర్ కామారెడ్డిలో ఓడిపోయేలా చేశారు. హరీష్ రావు మీడియాను మేనేజ్ చేస్తే, రాం అన్న యూట్యూబ్ ను మేనేజ్ చేస్తారు. రాం అన్నకు చెప్తున్న నువ్వు కూడా హరీష్ రావు లాగా నేర్చుకో. కూతురిగా చెప్తున్న వీళ్ళను పార్టీలో ఉంచుకుంటే వీళ్లు మిమ్మల్ని కూడా మింగేస్తారు. వీరు ఇద్దరు మేక వన్నె పులులు. అంటూ కవిత, కేసీఆర్ మేనల్లుళ్లు అయిన హరీశ్ రావు, సంతోష్ రావు లపై ధ్వజమెత్తారు.

# అవినీతికి అడ్డాగా ఆర్వో కార్యాలయం

## .ఎన్ని సంస్కరణలు చేసిన మారని సబ్ రిజిస్ట్రార్లు.

## ఆ సబ్ రిజిస్టర్ రూటే సపరేటు.




ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎన్నెన్ని సంస్కరణలు తెచ్చిన మా తీరింతే అన్న చందంగా సబ్ రిజిస్టర్ లు తయారయ్యాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి రహిత సేవలను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం క్షేత్రస్థాయిలో పనిచేయకపోవడం వలన సబ్ రిజిస్టర్ కార్యాలయాలు అవినీతి కేంద్రాలుగా మారి కుళ్ళి కంపు కొడుతున్నాయని హన్మకొండ జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖలో రాజ్యమేలుతున్న అవినీతిపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి హన్మకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని నివారించడంలో స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ జిల్లా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజల్లో అనేక అనుమానాలు నెలకొన్నాయి హన్మకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో హన్మకొండ ,హాసన్ పర్తి , కాజీపేట ,ఐనవోలు మండలాల ఉన్నాయి.ఈ మండలాలకు చెందిన ప్రజలు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్లు వివాహ రిజిస్ట్రేషన్లు లాంటి ఎన్నో రకాల పనుల కోసం కార్యాలయంకు వచ్చి జెబులు ఖాళీ చేసుకుని వెళ్తున్నారని అంటున్నారు. ఒక్కో పనికి ఒక్కో రేటును నిర్ణయించి ప్రజల వద్ద నుండి ముక్కుపిండి డబ్బులు వసూలు చేస్తున్నారనీ స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు ఒక్కో పనికి ఒక్కో రేటు హనుమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో అవినీతి తాండవిస్తోంది ఇక్కడ ఒక్కో పనికి ఒక్కో రిటర్న్ నిర్ణయించి కార్యాలయంకు వచ్చిన వారి జేబులు ఖాళీ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి పెళ్లిళ్లు చేసుకున్న కొత్తజంట కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ప్రభుత్వం నామమాత్రపు రేటును నిర్ణయించగా వారి వద్ద నుండి 600 రూపాయలు వసూలు చర్చనీయంశంగా మారింది దీనికి తోడుగా మతైతర వివాహాలు చేసుకున్న వారి వద్ద నుండి 1000 రూపాయల పైన వసూలు చేయడంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుంది ఇక్కడ పనిచేస్తున్న ఓ సబ్ రిజిస్టర్ రోటే సపరేటు అన్న విధంగా ఉండడంతో కార్యాలయంకు వచ్చే ప్రజలు జదుసుకుంటున్నారు అక్రమ రిజిస్ట్రేషన్లు అసెస్మెంట్ రిజిస్ట్రేషన్లలో భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు ఉన్నాయి ప్రభుత్వ నిబంధనలను పట్టించుకోకుండా తన ఇష్టం వచ్చినట్లుగా ఆ సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేయడం వలన ప్రభుత్వ ఆదాయానికి గండికి పడడం మే కాకుండా ప్రజల జేబులు చిల్లులు పడుతున్నాయని అంటున్నారుతవ్విన కొద్ది అవినీతి హనుమకొండ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి విస్మయాన్ని కలిగిస్తుంది కార్యాలయంలో జరుగుతున్న అవినీతిపై ఉన్నతాధికారుల దృష్టి పెడితే ఆ సబ్ రిజిస్టర్ బాగోతం బయటపడుతుందని అంటున్నారు గత జూలై మాసంలో జరిగిన రిజిస్ట్రేషన్ లో జరిగినా తతంగాన్ని చూస్తే ఇక్కడ జరుగుతున్న అవినీతి బట్టబయలవుతుందని పలువురు ప్రజలు ఉన్నతాధికారులను కోరుతున్నారు. తను చేస్తున్న పనికి అడ్డు కాదు లేకపోవడంతో ప్రజలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని దుస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో వరంగల్ జిల్లాకు చెందిన సబ్ రిజిస్టర్లు అవినీతికి పాల్పడుతున్నారు అన్న కారణంతో ఇక్కడ పని చేస్తున్న వారిని ఖమ్మం జిల్లాకు ఖమ్మం జిల్లాకు చెందిన సబ్ రిజిస్టర్ లను వరంగల్ జిల్లాకు గత ఏడాది బదిలీ చేశారు ముఖ్యంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీల ప్రక్రియ ప్రజల్లో విశ్వాసాన్ని కోల్పోయింది అంటున్నారు ఖమ్మం జిల్లా నుండి వరంగల్ కు వచ్చిన సబ్ రిజిస్టర్లు అవినీతి బాగోతం అనకొండ ని మించిందని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.

# కళ్యాణ లక్ష్మి షాద్ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట నెక్కొండ మండలంలోని వివిధ గ్రామాలలో మంజూరైన 61 మంది కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ లబ్ధిదారులకు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజ్ కుమార్,పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదాటి శ్రీనివాస్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి కృష్ణ, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, మైనార్టీ సెల్ నాయకుడు షేక్ షబ్బీర్, ఎండి అన్వర్,మహ్మద్ ఆఫ్జల్,వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తొగుట మండలంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన



సిద్దిపేట తొగుట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఓ పి రిజిస్టర్, అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. 30 కి పైగా ఓపి ఉన్నారని రోజు ఆసుపత్రికి పేషంట్ లు తాకిడి బాగా ఉంటుందని మెడికల్ ఆఫీసర్ రాధా కృష్ణ కలెక్టర్ కి తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సీజనల్ వ్యాధులకు సంబంధించి చికిత్స తో పాటు ఇంటిలో దోమలు ఉండకుండా జాగ్రత్త చర్యలు తెలపాలని సూచించారు. ల్యాబ్ కి వెళ్ళి ఎన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నారు, టీ హబ్ కి పంపిన శాంపిల్స్ రిజల్ట్ గూర్చి ఆరా తీశారు. ఫీవర్ తగ్గని వారికి డెంగ్యూ ఇతరత్రా పరీక్షల కోసం టి హబ్ కి పంపిస్తున్నామని పంపిన మరుసటి రోజే రిజల్ట్స్ వస్తాయని ల్యాబ్ టెక్నీషియన్ కలెక్టర్ కి తెలిపారు. ఆయుష్ వైద్యాన్ని మెరుగుపరచాలని ఆయుష్ డాక్టర్ నీ ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ శుభ్రం జిల్లా మొత్తం ఉద్యోగులతో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ రోజు మొక్కలు నాటాలని అధికారులకు తెలిపారు.అనంతరం తొగుట మండలంలోనీ తుక్కపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదటి విడతలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపికైన గ్రామ పంచాయతీ కావున ఇంటి నిర్మాణాలు దాదాపు స్లాబ్ లెవెల్ కి వచ్చాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు మహమ్మద్ బుజీ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. మరుగుదొడ్డి ఇంటి లోపల కాకుండా బయట నిర్మించుకోవాలని సూచించారు. 600 స్క్వేర్ ఫీట్ మాత్రం మించకుండా నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. మండలం లో కూడా 100% గ్రౌండింగ్ అయిన ఇండ్లు పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ శ్రీకాంత్, ఏం పి ఓ శ్యామల తదితరులు ఉన్నారు.

## పట్లూర్, పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 3 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ దేవర దేశి ఇందిరా అశోక్ దైవభక్తి కలిగి ఉండాలని దేవుళ్ళకి నిండు మనసుతో పూజా కార్యక్రమాలు నిర్వహించాలని దేవుని ఆశీర్వాదములు చిన్నలపైన పెద్దలపైన గ్రామ ప్రజల పైన మన గ్రామం పైనఎల్లవేళలా ఉండాలని తెలిపారు పాయసం గాని స్వీట్ గాని ఎంత మధురంగా ఉంటుందో ఎంత తీయగా ఉంటుందో అలాగే దేవుడికి మన గ్రామ ప్రజలు అంటే అంత ఇష్టంగా ఉండాలని ముక్కోటి దేవతల ఆశీర్వాదములు మా గ్రామ ప్రజల పైన దయచేయాలని వారు కోరారు పెద్దలు యువకులు, పాల్గొన్నా

## తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్,జూనియర్ కాలేజ్ ఆకస్మిక తనిఖీ కలెక్టర్



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 3:** బుధవారం కీసర మండలంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కాలేజ్ బాలుర ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తరగతి గదిలోని విద్యార్థులతో ముచ్చటిస్తూ విద్యార్థులకు ఏమేమి కావాలని అడగగా విద్యార్థులు స్పందిస్తూ తాగునీరు, సరిపడే అన్ని వాడుకునే నీరు లైబ్రరీలో బుక్స్,స్పోర్ట్స్ ఎక్విప్మెంట్ సరిపడా బిట్స్ కావాలని విద్యార్థులు కోరగా, కలెక్టర్ స్పందిస్తూ అన్ని ఇస్తామని విద్యార్థులకు తెలిపారు . రెసిడెన్షియల్ స్కూల్లో



మొత్తము ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, పాత భవనంలో వర్షం నీరు రావడం వల్ల గోడలు నిమ్ముగా ఉండడము పరిశీలించిన కలెక్టర్ అదనపు గదుల కోసం ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ కు సూచించారు. కిచెన్ లో కోతుల బెడద ఎక్కువగా ఉన్నందున గ్రిల్స్ డోర్స్ కావాలని ప్రిన్సిపల్ తెలుపగా కలెక్టర్ స్పందిస్తూ గ్రిల్స్ డోర్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. రైఫిల్ షూటింగ్ రూమ్, కిచెన్, స్టోర్ అన్ని గదులు కలియ తిరిగి కలెక్టర్ పరిశీలించారు.మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సిద్ధంగా ఉన్న భోజనాన్ని కలెక్టర్ రుచి చూశారు.

ఈ కార్యక్రమంలో డీఈవో విజయ కుమారి, కీసర ఎమ్మార్వో అశోక్ ప్రిన్సిపల్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

## భార్యను వేధించిన భర్తకు 3 సంవత్సరాలు జైలు శిక్షతోపాటు,10,000/- జరిమానా.




**ముస్తాబాద్, ( ప్రజాబలం ),** భార్యను వేధించిన భర్తకు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ సిరిసిల్ల మొదటి ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం రోజు తీర్పు వెల్లడించినట్లు ముస్తాబాద్ ఎస్సై గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన సదిమెల రామచంద్రం తన భార్య కనకవ్వను తరచూ మానసికంగా, శారీరకంగా వేధించేవాడని తెలిపారు. మద్యం సేవించి గొడవలు పెట్టడంతో పాటు, 2016 డిసెంబర్ రెండవ తేదీ ఉదయం 6 గంటల సమయంలో భార్యను దారుణంగా కొట్టాడని, టార్చ్ లైట్ తో దాడి చేసి గాయాలు చేశాడని తెలిపారు. వేధింపులు భరించలేక బాధితురాలు ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా పోలీసులు నిందితుడు సదిమెల రామచంద్రంపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపారు. అనంతరం అప్పటి ఎస్సైలు చిట్టిబాబు, ప్రవీణ్ చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ సందీప్ వాదించగా, ఎస్సై గణేష్, సి ఎం ఎస్, ఎస్సై శ్రావణ్, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్ తో పాటు 12 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితుడు రామచంద్రంపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ప్రవీణ్ మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు, పదివేల రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై గణేష్ తెలిపారు

## వేములవాడ లో నేడు జరిగే వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తేదీ:04-09-2025 గురువారం రోజున వేములవాడలో జరిగే వినాయక నిమజ్జనానికి పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి తెలిపారు.

వినాయక నిమజ్జనానికి సుమారు 200 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఏ ఎస్ పి తెలిపారు.

ప్రజలు శాంతియుత వాతావరణం లో నిమజ్జనం జరుపుకోవాలని మరియు పోలీసు వారికి సహకరించాలని, నిమజ్జనం ఏర్పాట్లు మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో నిర్వహించబడతాయని, శాంతి భద్రతలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పి శేషాద్రిని రెడ్డి తెలిపారు

## యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారు.. సత్యం శ్రీరంగం

### గణపతి నవరాత్రులు పిల్లలను, యువతను సమైక్యంగా ఉంచే ఉత్సవాలు..



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 03:**వినాయక నవరాత్రులు పురస్కరించుకొని కూకట్ పల్లి, అల్లాపూర్ డివిజన్ లో పలు ఉత్సవ కమిటీలు, సంక్షేమ సంఘాలు వివిధ మండపాల్లో ప్రతిష్ఠించిన వినాయకుల మండపాలని సందర్శించి స్థానిక వాసులతో కలిసి గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గణేశుని చతుర్థి ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలని, కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాలల్లో అందరూ పాల్గొనడం. యాంత్రిక జీవనానికి అలవాటుపడిన ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత పొందుతారని అన్నారు. గణేశుని దీవెనలతో అన్ని విఘ్నులు తొలిగి ప్రజలు సుఖసంతోషాలతో విరాజిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, మస్తాన్ రెడ్డి దేవరింటి, వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ యాదవ్, పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్, కూకట్ పల్లి డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాజు చారి, సత్యం, లక్ష్మీనారాయణ, యాదగిరి, అహ్మద్, బొల్లు శ్రీనివాస్, జగన్, పన్నాల రాజశేఖర్ రెడ్డి, కృష్ణ మూర్తి, అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## నేడే అందోల్ కు రానున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (సెప్టెంబర్ 3 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :**రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా నేటి రోజు అందోల్ నియోజకవర్గం చౌటకూరు మండలంలోని సుల్తాన్పూర్ లో రూ, 6.20, కోట్లతో( కేజీబీవీ) భవనంలో నిర్మించిన అదనపు తరగతి గదుల



ప్రారంభోత్సవం, రూ,2.56, కోట్లతో (పి హెచ్ సి ) భవన నిర్మాణానికి శంకుస్థాపన, అలాగే ఆందోల్ లో రూ. 2.00, కోట్లతో ఆందోల్ -జోగిపేట్ మున్సిపాలిటీకి వెల్కమ్ ఆర్చ్ కమాన్,నిర్మాణానికి శంకుస్థాపన సిఎస్ఆర్ నిధులతో (అరబిందో)

(టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఈ ఎస్ ) భవనంలో నిర్మించిన, పేరెంట్స్ వెయిటింగ్ హాల్ మరియు టాయిలెట్స్ ల ప్రారంభోత్సవం రూ. 40, లక్షలతో ఆందోల్ పాలిటెక్నిక్ కళాశాల వద్ద నిర్మించిన బస్ షెల్టర్ ప్రారంభోత్సవం,రూ, 2.00, కోట్లతో స్వామి వివేకానంద పార్క్ లో సుందరీకరణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన,రూ 7.23, కోట్లతో జోగిపేటలోని అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ లో కాంపౌండ్ వాల్,షాపింగ్ కాంప్లెక్స్, అలాగే రైతు వెయిటింగ్ ఆల్, మరియు ఇతర పనులకు శంకుస్థాపన,రూ, 2.45, అందోల్ మండలం నేరేడు గుంటలో ( పి హెచ్ సి ) భవనం నిర్మాణానికి, జోగిపేట మార్కెట్ యార్డులోశంకుస్థాపన, రూ 5.75, కోట్లతో ఆర్డిఓ కార్యాలయం మరియు నివాస గృహాల నిర్మాణాలకు శంకుస్థాపన రూ,5.లక్షలతో జోగిపేట లో నిర్మించిన,ఇందిరమ్మ మాడల్ హౌస్ ప్రారంభోత్సవం,పలు అభివృద్ధి శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమలు చేయనున్నారు..

## హన్మకొండ లో గంజాయి ముఠా గుట్టు రట్టు గంజాయి విలువ రూ. 3. 81 కోట్లు.




**హన్మకొండ ప్రజాబలం ప్రతినిధి** గంజాయి ముఠా గుట్టు రట్టు గంజాయి విలువ రూ. 3. 81 కోట్లు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో భారీగా గంజాయి పట్టుబడింది. సుమారు రూ. 3.81 కోట్లకు పైగా విలువ చేసే 763.845 కిలోల గంజాయిని డ్రగ్ కంట్రోల్ టీమ్, ఖానాపురం పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నలుగురు నిందితులను అరెస్టు చేశారు. వీరిలో సూర్యాపేట జిల్లాకు చెందిన భూక్య సాయికుమార్, ఏపీలోని తూర్పుగోదావరి జిల్లాకు చెందిన అందాల పాండు రెడ్డి, ఒడిశాకు చెందిన గుల్లారి మునిరాజ్, కొప్పు కోటయ్య ఉన్నారు. వీరు ఒడిశా నుంచి గంజాయిని రవాణా చేస్తున్నారని, మజ్జి కృష్ణ ఆదేశాల మేరకు ఈ పని చేస్తున్నారని సీపీ



## హన్మకొండ జిల్లా అంబేద్కర్ నగర్ లో ఘనంగా అన్నదానం

**ప్రజాబలం ప్రతినిధి హనుమకొండ జిల్లా సెప్టెంబర్ 03:** హనుమకొండ జిల్లా బస్టాండ్ సమీపంలోని అంబేద్కర్ నగర్ డబల్ బెడ్ రూమ్ కాలనీలోని శివ గణేష్ యూత్ అసోసియేషన్ మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి అన్నదానం కార్యక్రమంలో పాల్గొని, తమ సమానత్వాన్ని చాటుకున్నారు.

### కవిత “సస్పెండ్” తెరపైకి లిక్కర్ స్కామ్..!!

హైదరాబాద్ బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ కవితను సస్పెండ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపుతోంది. పార్టీ నుంచి ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు అధికారిక ప్రకటన రాగానే వెంటనే ఆమెపై బీఆర్ఎస్ శ్రేణులు దాడి మొదలు పెట్టాయి.నిన్నా మొన్నటి వరకు కవిత విషయంలో ఎటు? తేల్చుకోలేక సంశయంలో పడిన వారంతా ఇప్పుడు ఒక్కొక్కరుగా విమర్శల దాడి మొదలు పెట్టారు. గల్లీ నుంచి స్టేట్ లీడర్లవరకు కవితపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు సైతం కవితకు వ్యతిరేకంగా మాట్లాడటం ఇంట్రెస్టింగ్ గా మారింది.వీడియోలతో ఎటాక్:కవితను బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మద్దతుదారులు వర్సెస్ బీఆర్ఎస్ శ్రేణుల మధ్య సోషల్ మీడియాలో డైలాగ్ వార్ నడుస్తోంది. పార్టీకి నష్టం చేస్తున్న వారిని గురించి చెబితే జాగ్రత్త పడాల్సింది పోయి సస్పెండ్ చేస్తున్నారని కవిత మద్దతుదారులు మండిపడుతున్నారు. 2018 ఎన్నికల సమయంలో గజ్వేల్ లో కేసీఆర్ పై పోటీ చేసిన నాటి కాంగ్రెస్ అభ్యర్థి వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడిన వీడియో వైరల్ అవుతోంది. వీడియోలో ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. గజ్వేల్ నియోజకవర్గం నుంచి పోటీ చేసిన తనకు హరీశ్ రావు ఫోన్ చేశారని, కేసీఆర్ని ఓడించాలని చెప్పారని తెలిపారు. ఎన్నికలకు అయ్యే ఖర్చు మొత్తం చూసుకుంటానని, అంతేకాకుండా అన్ని విధాలుగా అండగా ఉంటానని, కేసీఆర్ ఓడిపోతే అంత మనదేనని తనకు ఫోన్లో హరీశ్ రావు చెప్పారని వంటేరు ప్రతాప్ రెడ్డి అప్పట్లో ఆరోపించారు. అయితే ప్రస్తుత వంటేరు ప్రతాప్ రెడ్డి బీఆర్ఎస్ లోనే ఉన్నా తాజా పరిణామాల నేపథ్యంలో ఈ వీడియోను కవిత అనుచరులు వైరల్ చేస్తున్నారు.తెరపైకి లిక్కర్ స్కామ్:తాజా పరిణామాల నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు కవితకు వ్యతిరేకంగా ఢిల్లీ లిక్కర్ స్కాన్ ను తెరపైకి తీసుకువస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీకి హరీశ్ రావు తో ఎలాంటి నష్టం, జరగలేదని జరిగిన నష్టం అంతా లిక్కర్ స్కామ్ వల్లేనని ఆరోపిస్తున్నారు. లిక్కర్ స్కామ్ కేసులో స్వయంగా కేసీఆర్ కూతురు చిక్కుకోవడం వ్యక్తిగతంగా కేసీఆర్ తో పాటు పార్టీని డిఫెన్స్ లోకి నెట్టివేసిందని ఈ కేసు రూపంలో కవిత అంటించిన మరక పార్టీకి, కేసీఆర్ కు ఎప్పటికీ పోదంటూ బీఆర్ఎస్ శ్రేణులు పోస్టులు చేస్తున్నారు. విమర్శలు ప్రతివిమర్శలతో కవిత వర్సెస్ బీఆర్ఎస్ మధ్య పాలిటిక్స్ రసవత్తరంగా మారాయి. రాబోయే రోజుల్లో ఎలాంటి పరిణామాలకు దారి తీస్తాయనేది కీలకంగా మారింది.

## గణనాథుని ఆశీస్సులు ప్రజలపై ఉండాలి.
## విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్మెడ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణ ప్రజలపై గణేష్ ని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు అన్నారు. బుధవారం రోజున వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుని మంటపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో వేములవాడ పట్టణంలోని ప్రతి వార్డులో నిర్వాహకులు ఎంతో భక్తిశ్రద్ధలతో గణనాథుల మంటపాలు ఏర్పాటు చేసి, తొమ్మిది రోజుల పాటు పూజలు నిర్వహించడంతోపాటుగా భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలపై ఉండి, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ప్రతి ఒక్కరు గణేష్ నిమజ్జన వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.

అనంతరం భగవంతు రావు నగర్ లోని వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పొలాస నరేందర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, నరాల శేఖర్, గోలి మహేష్, సిరిగిరి చందు, మండల అధ్యక్షుడు గోస్కుల రవి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, నీరటి మల్లేశం, వాసాల శ్రీనివాస్, గడ్డం హనుమాన్లు, ప్రసాద్ రావు, ఈర్లపల్లి రాజు, గన్నమనేని రామారావు, వెంకట్ రెడ్డి, ప్రేమ్ చారి, సందీప్, ఉమర్, రఫిక్, పర్వేజ్, రాచూరి రాజేశం, బత్తుల మహేందర్, అనిల్, సాయి పటేల్, సాయి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రైతన్నల కోసం యుద్ధానికి కూడా సిద్ధం.
## వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ పట్టణంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ఒక పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ప్రజల మనుగడను కోల్పోయిన బిఆర్ఎస్ లోకల్ నాయకులు గణపతి బొప్పా మోరియా, కావాలయ్యా యూరియా అంటే రైతుల ఉసురు మీకే తగులుతుంది అన్నారు. బిజెపి పార్టీ ఎంపీ రఘునందన్ రావు ఆపరేషన్ సింధూర యుద్ధం వలన యూరియా సరఫరాలో అంతరాయం జరిగిందని స్పష్టంగా తెలియజేసినప్పటికీ, బిఆర్ఎస్ నాయకులు రైతులను ఉసిగొలుపుతూ, గందర గోల పరిస్థితులు సృష్టిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, మహిళలకు ఎన్నో ఉపయోగకర కార్యక్రమాలు చేపట్టిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 10 సంవత్సరాలుగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇండ్ల పేరిట ప్రజలు ఇండ్లు నిర్మించుకుంటూ ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కావాలని బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కాంగ్రెస్ పార్టీ మీద అబండాలు వేస్తున్నాయన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడు ఉంటామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సోయినేని కరుణాకర్, పిట్టల వెంకటేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవాడలో ఈనెల 8వ తేదీన ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం.

### మల్లారం రోడ్డు మాతృశ్రీ ఆసుపత్రిలో ఏర్పాట్లు.
### అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి.
### లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** కరీంనగర్ పట్టణంలోని రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ వేములవాడ వారి ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన సోమవారం ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం నిర్వహించనున్నారు. ఈ మేరకు వేములవాడ పట్టణంలోని మాతృశ్రీ ఆసుపత్రిలో ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. సోమవారం రోజున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం నిర్వహించనున్నారు.

ఆపరేషన్ చేయించుకోవాలనుకునేవారు.

కంటి ఆపరేషన్ చేయించుకోవాలనుకునేవారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులు రూపాయలు 220 రక్త పరీక్ష కోసం చెల్లించాలి. తినడానికి ఒక ప్లేట్, గ్లాస్, రెండు దుప్పట్లు వెంట తీసుకురాగలరు. ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతుంది.

కంటి ఆపరేషన్ చేయించుకునే వారిని వేములవాడ నుంచి రేకుర్తి కంటి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకువెళ్లి, ఆపరేషన్ అయిన తర్వాత మళ్ళీ తీసుకురావడం జరుగుతుంది. ఆపరేషన్ చేసిన తర్వాత ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుంది.

కంటి ఆపరేషన్ చేయించుకునేవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ వేములవాడ అధ్యక్షుడు డాక్టర్ సంతోష్ కుమార్ కోరారు. కావాల్సిన పత్రాలు వెంట తీసుకురావాలి.

కంటి ఆపరేషన్ చేయించుకునే వారికి ఏమైనా సందేహాలు ఉంటే డాక్టర్ సంతోష్ కుమార్, మొబైల్ నెంబర్, 9000302223, లయన్ బచ్చు వంశీకృష్ణ, మొబైల్ నెంబర్,9177681744, లయన్ డాక్టర్ కోయినేని ప్రవీణ్, మొబైల్ నెంబర్,9704428009. నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## పోయిన సెల్ ఫోన్ లను బాధితులకు అప్పగించిన కోనరావుపేట పోలీసులు.




**కొనరావుపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన అన్నవేని తిరుపతి, కొన రావు పేట మండలం మల్కపేట గ్రామానికి చెందిన చాట్ల రాములు పోయిన సెల్ఫోన్లను కోనరావుపేట పోలీస్ స్టేషన్లో తిరిగి పొందారు. తిరుపతి సెల్ ఫోన్ 07-03-2025 రోజున, చాట్ల రాములు ఫోన్ సుమారు నెలరోజుల క్రితం పోయినాయి. వీరు ఇరువురు కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా వాటిని కనుగొని పోలీసులు మళ్ళీ బాధితులకు అప్పగించారు. కొనరావుపేట ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా సెల్ ఫోన్లను అందజేశారు. ఎవరి సెల్ ఫోన్ అయినా మిస్ అవుతే వారు వెంటనే పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని పోలీసులు ప్రజలకు సూచించారు. మొబైల్ ట్రేసింగ్ కు సి ఈ ఐ ఆర్ ( సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటి రిజిస్టర్) పోర్టల్ ద్వారా అనుసంధానం చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని తెలియజేశారు.

## మంచిర్యాల నియోజకవర్గం రైతులకు తీపి కబురు
## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03 :** మంచిర్యాల నియోజకవర్గం రైతులకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తీపి కబురు చెప్పారు.రెండు,మూడు రోజుల్లో ఎరువులు పంపిణీ జరుగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కోరారు.బుధవారం లక్షెట్టిపేట దండెపల్లి,హాజీపూర్,మండలాల రైతుల సమావేశంలో హైదరాబాద్ నుంచి వీడియో కాల్ లో మాట్లాడారు.సంబంధిత మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీ లతో మాట్లాడి 400 టన్నుల ఎరువులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. 8,800 బస్తాలలో దండెపల్లి మండలంకు 4 వేల బస్తాలు, లక్షెట్టిపెట మండలంకు 3 వేలు బస్తాలు,హాజీపూర్ మండలం1,200 బస్తాలు, మంచిర్యాల,నస్పూర్ మండలాలకు 500 బస్తాలు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఈనెల 9,10 తేదీల లోపు పూర్తి కోట 72 వేల బస్తాలు సరఫరా అవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ఎరువుల కోసం ఆందోళన చెంది భారీ క్యూలై న్ లో నిలుచుని ఇబ్బంది పడవద్దని కోరారు.గ్రామానికి ఎరువులు తీసుకువచ్చి రైతులకు ఇంటి సమీపంలో నే పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఎరువులు అందక ఎకరం పంటకు నష్టం జరిగినా నాదే బాధ్యత అని స్పష్టం చేశారు. రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటానని చెప్పారు.పంట నష్టం ఇప్పిస్తా వర్షాల వలన పంట నష్టపోయిన రైతులకు పరిహారం అక్టోబర్ మాసం ముగింపు లోపు ఇప్పిస్తానని ప్రేమ్ సాగర్ రావు భరోసా ఇచ్చారు.పంట నష్టం సర్వే జరిగితే తప్ప కేంద్రం పరిహారం విడుదల చేయదని అన్నారు.

నీరు ఇంకిపోయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర అధికార యంత్రాంగం పంటలు,రహదారులు ఇతర ప్రకృతి నష్టాన్ని పర్యటనలో అంచనా వేస్తారని తెలిపారు.20 యేండ్లు ఏమి చేశారు,20 యేండ్లు అధికారం అనుభవించిన వ్యక్తి రైతులకు ఏమి మేలు చేశాడని ప్రశ్నించారు.వరద నష్టం ఇవ్వడం లేదని కపట ప్రేమ ఒలకపోసే నాయకునికి పంట నష్టం ఎప్పుడు,ఎలా వస్తుందో తెలియకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవాచేశారు.నన్ను నమ్మిన రైతులు,ప్రజానీకానికి ఎలాంటి కష్టాలు రానివ్వనని పునరుద్ఘాటించారు.పూటకో మాట మాట్లాడనని చెప్పింది చేసి తీరుతానని ప్రేమ్ సాగర్ రావు నొక్కి చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్ జీ పీ ఎస్ జిల్లా అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి,లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చెర్మెన్ ప్రేమ్ చెంద్,పట్టణ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,మండల అధ్యక్షులు పింగళి రమేష్,మాజీ మున్సిపాల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం,జిల్లా ఉపాధ్యక్షులు చింత అశోక్ కుమార్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు నలిమేలా రాజు,డీసీసీ అధికార ప్రతినిధి పూర్ణ చెందర్ రావు, బియ్యల తిరుపతి,దండేపల్లి మండల అధ్యక్షులు అక్కల వెంకటేశ్వర్లు,మడిపెల్లి స్వామి మరియు మాజీ సర్పంచ్ లు,వార్డ్ మెంబర్లు,మాజీ కౌన్సలర్ లు మునిసిపల్ వార్డ్ అధ్యక్షులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా, కళాభవన్ కూల్చివేత.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అభివృద్ధి, విస్తరణలో భాగంగా కూల్చివేత పనులు మొదలయినాయి. ఇందులో భాగంగా మంగళవారం రాత్రి నుండి రాజన్న ఆలయ తూర్పు ద్వారానికి ఎదురుగా ఉన్న కళా భవన్ ను కూల్చివేశారు. ఇట్టి కళాభవన్ ను 1992 సంవత్సరంలో నిర్మించినారు. గత 33 సంవత్సరాలుగా ఈ కళాభవన్లో ప్రతిరోజు స్వామి వారి కళ్యాణం, సత్యనారాయణ పూజలు, లింగార్చన పూజలు, హోమాలు, నిరాటంకంగాకు కొనసాగినాయి.02-09-2025 మంగళవారం రోజు నుండి చరిత్రత్మక కళాభవన్ సేవలు ముగిసిపోయినాయి. ఇట్టి పూజలను భక్తుల సౌకర్యార్థం రాజన్న ఆలయ ఓపెన్ స్లాబ్ లో తాత్కాలికంగా ఆలయ అధికారులు నిర్వహించనున్నారు. కళాభవన్ కూల్చివేత సమయంలో రాజన్న భక్తులు గాని, వేములవాడ పట్టణ ప్రజలు గాని, కళాభవన్ కూల్చివేత పరిసర ప్రాంతాలకు రావడానిక వీలు లేకుండా పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినారు. కళాభవన్ కూల్చివేతతో రాజన్న ఆలయ అభివృద్ధి, ఆలయ విస్తరణ పనులు మొదలైనట్లు గా వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు భావిస్తున్నారు

## గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 3** జమ్మికుంట పట్టణ పరిధిలోని ఎనిమిదో వార్డు డి సి ఎం ఎస్ రోడ్ లో గల భగత్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ పొన్నగంటి శ్రీలత సంపత్ పాల్గొన్నారు

# విద్యార్థులకు ప్రశంసా పత్రాల పంపిణీ




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 3 సెప్టెంబర్ 2025**వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ మణికొండ వారి ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలి సమీపాన గల మున్సిపల్ కమ్యూనిటీ హాలు నందు మెడ్కేర్ డయాగ్నొస్టిక్ ఓ.యు కాలనీ వారి సహకారంతో ఆదివారం రోజున మేఘా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడంలో సహకారాన్ని అందించిన మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏం. వివేక్, బి. మహేశ్, సాయితేజ, శివ శంకర్, బీకేశ్ లకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిరంజన్, సహచర అధ్యాపకులు, తోటి విద్యార్థుల సమక్షములో ప్రశంసా పత్రాలు అందజేయడం జరిగినదనీ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ చేశారు, ఈ కార్యక్రమంలో సహచర ట్రస్టీలు తబ్రేజ్ హుస్సేన్, దిలీప్ కక్కడ్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# మందమర్రి జి.ఎం గా బాధ్యతలు చేపట్టిన ఎన్. రాధాకృష్ణ

## ఘన స్వాగతం పలికిన అధికారులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 3:**మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ గా బుధవారం ఎన్. రాధకృష్ణ పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎస్.ఓ.టు.జి.ఎం విజయప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య, ఐ.ఈ.డి ఎస్.ఈ కిరణ్ కుమార్ మందమర్రి ఏరియా అన్ని డిపార్టుమెంట్ల హెచ్.ఓ.డీ లు పుష్పగుచ్చం అందజేసి ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా యొక్క స్థితిగతులను అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు ఏరియా జనరల్ మేనేజర్ కి వివరించారు



# విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

## అదనపు కలెక్టరు రాధికగుప్తా




**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 3:**చిన్నారులకు ఆట పాటలతో, ఆటవస్తువులతో విద్యను, పరిశుభ్రతతో పౌష్టికాహారాన్ని అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికగుప్తా అన్నారు.

బుధవారం లాల్ గడి మలక్ పేట్ లోని హెచ్.బి.ఎల్ భగీరథ్ బాలల వికాస కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సెంటర్లో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని, ప్రతిరోజు హాజరవుతున్నారా అన్ని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారిని బడికి తీసుకురావాలని అదనపు కలెక్టరు సూచించారు. గర్భిణీ మహిళలు ఎంత మంది వస్తున్నారని, వారికి గుడ్లు పౌష్టికాహారం తప్పని సరిగా అందిచాలని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యంగా ఉంచాలని అదనపు కలెక్టర్ సూచించారు. పుట్టినరోజు ఉన్నవిద్యార్థులకు బొమ్మలను కానుకగా అదనపు కలెక్టరు అందించారు. అంగన్ వాడీ సెంట్లలో త్రాగునీరు, టాయిలెట్స్ ఎల్ట్రిసిటి మెయింటెనెన్స్ బాగున్నాయని అంగన్ వాడీ టీచర్లను అదనపు కలెక్టరు అభినందించారూ




# పేదల పాలిట సంజీవని సీఎం రిలీఫ్ ఫండ్

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (సెప్టెంబర్ 03 ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** ఆందోల్ -జోగిపేట మున్సిపాలిటీ పట్టణంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, మంగళవారం నాడు అందోల్ మండల పరిధిలోని 53 మంది లబ్ధిదారులకు, దాదాపు 20 లక్షల 37000 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు, శివరాజ్ మాట్లాడుతూ, మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ చొరవతో, అందోల్ నియోజకవర్గంలో, పేదల రోగుల పట్ల సంజీవిని వంటి, ఈ (సీఎం రిలీఫ్ ఫండ్ )చెక్కులను ఎక్కడ జాప్యం జరగకుండా చర్యలు తీసుకొని లబ్ధిదారులకు సత్వరమే చెక్కులను మంజూరు చేస్తున్నారు, ఎవరికైనా ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్న సంగారెడ్డి లోని మంత్రి కార్యాలయంలో తెలియజేస్తే, తప్పకుండా సహాయం అందించడం జరుగుతుందని ఆయన అన్నారు,( సీఎం రిలీఫ్ ఫండ్ )చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు కూడా మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ బాధ్యులు దాకురి వెంకటేశం, పట్టణ మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, కోరబోయిన నాగరాజు, దుర్గేష్, ఆత్మ కమిటీ సభ్యులు చిట్యాల మధు, యాదయ్య, నాయకులు గుర్రం కృష్ణ, ఆకుల నందు బేగరి అనిల్, గోహేర్ అలీ,అబ్బాస్ అలీ, మురళి,మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# లంబాడీలపై పెద్ద కుట్ర

## జిఓ 3ని రద్దు చేసినప్పుడు ఎక్కడికి పోయారీ ఆదివాసీ ఎంఎల్ఏలు

## బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 03 (ప్రజాబలం)** ఖమ్మం రాష్ట్రంలో లంబాడీలపై పెద్ద కుట్ర జరుగుతోందని, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి దీనికి ఫుల్‌స్టాప్ పెట్టాలని బంజారా అడ్వకేట్ జెఏసి నాయకులు హరినాయక్ డిమాండ్ చేశారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్‌లో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి భద్రాద్రి జిల్లా పర్యటన సందర్భంగా లంబాడీల నాయకులను, యువతను అరెస్టు చేశారని, వెంటనే బేషరత్‌గా వారిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. లంబాడీలు ఎస్‌టిలు కాదంటూ తెల్లం వెంకట్రావ్, సోయం బాబూరావు కోర్టులో పిటిషన్ వేశారని, ఇది చెల్లదని, వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెల్లం వెంకట్రావ్‌తో మాట్లాడి పిటిషన్‌ను ఉపసంహరించుకునేలా చేస్తానని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య తనతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. లంబాడీలను అశ్రద్ధ చేస్తే ప్రభుత్వం తగిన మూల్యం చేయించుకోవాల్సి వస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని పది నియోజకవర్గాల్లో బస్ యాత్ర చేస్తామన్నారు. ఇది పాలేరు నుండి ప్రారంభమవుతుందన్నారు. అంతేగాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఉద్యోగాలు కల్పించిన జిఓ 3ని కొట్టివేసి నప్పుడు ఆదివాసీ ఎంఎల్ఏలెవ్వరూ నోరుమెదపలేదన్నారు. ఇప్పుడు మాత్రం గిరిజనుల మాత్రం విద్వేషాలు పెంచుతున్నారన్నారు. వెంటనే కోర్టులో వేసిన పిటిషన్‌ను ఉపసంహరించుకోవాలన్నారు. ఈ సమావేశంలో ధరావత్ వీరన్న,దేవేందర్, శ్రీకాంత్, బానోత్ తులసీ బాయి, చందావత్ నరేంద్ర నాయక్, ధరావత్ వినయ్ తదితరులు పాల్గొన్నారు

# ,సింగూర్ లో దాదా హజత్ ఉర్సు ఉత్సవాలకు

## ఏర్పాట్లు పూర్తి చేస్తున్న పీఠాధిపతి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (సెప్టెంబర్ 3 ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** పుల్కల్ మండల పరిధిలో గల సింగూర్ గ్రామంలో ఈనెల 5,వ తేదీ నుంచి 7,వ తేదీ వరకు దాదా హజాత్ 80,వ ఉర్సు ఉత్సవాలను, ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి మహమ్మద్ ఆబిద్ సత్తారూల్ ఖాద్రి సాహెబ్, ఒక ప్రకటనలో తెలిపారు, గత 80 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలు కుల మతాలకు అతీతంగ,వేలాది మంది భక్తులు హాజరవుతారని, ఉత్సవంలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా, అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు, దర్గాను రంగురంగుల దీపాలతో అందంగా అలంకరిస్తారు, ఎంతో పవిత్రత కలిగిన గంధం, చాదర్ ఇంటి నుండి తీసుకొని దర్గా లోకి తీసుకెళ్లి, చివరి ఘట్టాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు, సాయంత్రం అయితే అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు, ముఖ్య అతిథులు అన్నసాగర్ పీఠాధిపతి హాజరత్ సుఫిషా మహమ్మద్ ఖలీల్ హుస్సేన్ ఉర్ఫ్ జైహింద్ హుస్సేన్ సత్తారూల్ ఖాద్రి, పాల్గొంటారని తెలిపారు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు...




# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

## సిఐటియు గ్రామపంచాయతీ యూనియన్ మండలాధ్యక్షుడు వర్కోలు మల్లయ్య.

**ఇల్లంతకుంట, ( ప్రజాబలం),** తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఇల్లంతకుంట గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు వర్కుల్ మల్లయ్య ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు బైఠాయించి ధర్నా చేపట్టారు. కార్మికుల సమస్యలపై ఎంపీడీవో శశికళకు మరియు మండల పరిషత్ అధికారికి వినతి పత్రాన్ని అందజేసి కార్మికుల సమస్యల తీర్చాలంటూ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి, బకాయి వేతనాలు చెల్లించాలని గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని, గణేష్ నిమజ్జనం, దేవీ నవరాత్రుల సందర్భంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వం 20 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, అదనపు పనికి అదనపు వేతనాలు చెల్లించాలని, ముఖ్యంగా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల ఒకటవ తారీకు నుండి 5వ తేదీ వరకు క్లీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, ఇతర సమస్యలు ఉన్న అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు న్యాయం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు సావనపల్లి రాములు, ఉపాధ్యక్షుడు, బిగుల్ల అశోక్, ప్రధాన కార్యదర్శి కాసర్ల బాబు, కోశాధికారి బత్తుల ఎల్లయ్య, సలహాదారులు జుట్టు గీత, మచ్చ బాలయ్య, రథం నాగయ్య, పండుగ రమేష్, మచ్చ జ్యోతి, దుబ్బ పద్మ తదితరులు పాల్గొన్నారు

## జి.ఎం రాధాకృష్ణ ను సత్కరించిన ఏ.ఐ.టి.యూ.సి ప్రతినిధులు




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 3:**మందమర్రి ఏరియా నూతన జనరల్ మేనేజర్ గా కార్యాలయంలో పదవి బాధ్యతలు తీసుకున్న ఎన్. రాధకృష్ణ ని బుధవారం తన ఛాంబర్ లో గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యూ.సి యూనియన్ నాయకులు
మర్యాదపూర్వకంగా
కలిసి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ మందమర్రి ఏరియాలో రక్షణతో కూడుకున్న ఉత్పత్తికి సహకరించాలని యూనియన్ ప్రతినిధులను ఆయన కోరారు. మందమర్రి ఏరియాకు మంచి పేరు తీసుకువచ్చేందుకు కృషి చేస్తానని అధికారులు కార్మికులు, యూనియన్ లు సహకరించాలని జనరల్ మేనేజర్ అన్నారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ కమిటీ సెక్రటరీ ఎండి అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, మందమరి ఏరియా వైస్ ప్రెసిడెంట్ భీమనాథని సుదర్శనం, ఆర్ కె పి వైస్ ప్రెసిడెంట్ ఇప్పకాయల లింగయ్య, జాయింట్ సెక్రెటరీ కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు
పెద్దపెల్లి బానయ్య, సివి రమణ, ఎగ్గేటి రాజేశ్వరరావు, పిట్ కార్యదర్శులు మర్రి కుమారస్వామి, హరి రామకృష్ణ, కే ఓదెలు,
జి.ఎం ఆఫీస్ పిట్ కార్యదర్శి సృజన గీతిక, జ్యోతి, శాఖ శ్రీనివాస్, ఎండి సిరాజ్, రాజేష్ కుమార్ యాదవ్, నాగేంద్ర బట్టు, తదితరులు పాల్గొన్నారు.




## కేకే ఓసిని సందర్శించిన జి.ఎం ఎన్.రాధాకృష్ణ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 3** మందమర్రి ఏరియాలోని కేకే ఓసిని బుధవారం మందమర్రి ఏరియా జి. ఎం ఎన్.రాధాకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లయ్య, మేనేజర్ రామరాజు, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకట వంశీధర్ శాలువా కప్పి, బొకే అందించి సాదరంగా స్వాగతం పలికారు. జీఎం ఎన్. రాధాకృష్ణ వినాయక పూజలో పాల్గొని అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డంపర్స్ విభాగాన్ని పరిశీలించి, యంత్రాలకు అవసరమైన విడిభాగాలు సకాలంలో అందుబాటులో ఉంచాలని, బ్రేక్‌డౌన్లను తగ్గించి పరికరాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భనలో



ఎస్.ఓ. టూ.జీఎం ఆర్. విజయ ప్రసాద్, ఎస్ఈ(ఐఈ) కిరణ్ కుమార్ పాల్గొన్నారు

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03** : ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలోని పల్లె దవాఖాన,ఆసుపత్రికి వెళ్లే రోడ్డు ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పల్లె దవాఖాన కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.ఆసుపత్రిలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు.ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. రహదారి నుండి ఆసుపత్రికి వచ్చే అటాచ్ రోడ్డు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరమ్మత్తులు చేయాలని తెలిపారు.గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.నిబంధనలకు లోబడి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకునేలా లబ్ధిదారులకు వివరించాలని తెలిపారు. కుందారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రిజిస్టర్లు,మందుల నిల్వలు,వార్డులను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి తరగతి గదులు, వంటశాల,హాజరు పట్టిక, మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు.విద్యార్థినులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, ఆహారం తయారీలో తాజా కూరగాయలు,నిత్యవసర సరుకులను వినియోగించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో మాట్లాడుతూ... ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ బలోపేతం దిశగా అనేక చర్యలు చేపడుతుందని,అన్ని ప్రభుత్వ విద్య సంస్థలను అభివృద్ధి చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తుందని తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామ పాలనాధికారుల నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి
## రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 03** :గ్రామీణ స్థాయిలో పరిపాలన సులభతరం చేసే విధంగా ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలనాధికారులకు నియామక ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ లోకేష్ కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులకు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన గ్రామ పాలన అధికారుల నియామకం సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని, నియామక ఉత్తర్వుల పంపిణీ, మార్గదర్శకాలపై పలు సూచనలు చేశారు.ఈ నెల 5వ తేదీన హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో జరగనున్న కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా గ్రామ పాలనా అధికారులకు నియామక ఉత్తర్వులు పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమైనదిగా భావించి తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఇన్చార్జి మంత్రులు,స్థానిక మంత్రులు,శాసనమండలి సభ్యులు,శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు పంపించాలని తెలిపారు.కార్యక్రమానికి హాజరయ్యే నియమించబడిన గ్రామ పాలన అధకారులను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లా నుండి హైదరాబాద్ లోని హైటెక్ సిటీ కు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, సకాలంలో నియామక ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామ పాలన అధికారులుగా నియమించబడే వారికి తమ స్వగ్రామం,మండలం, నియోజకవర్గంలో పోస్టింగ్ ఇవ్వకూడదని,దివ్యాంగులు, ఒంటరి మహిళలు, దంపతులకు నిర్దిష్ట పరిస్థితులలో విశేష మినహాయింపులు ఇవ్వవచ్చని,సంబంధిత అంశాలను జిల్లా స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు.గ్రామ పాలనాధికారుల పోస్టింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా,నిబంధనలకు లోబడి నిర్వహించాలని,ప్రతి క్లస్టర్ కు తగిన అభ్యర్థిని నియమించేందుకు జిల్లా కలెక్టర్ సమీక్షించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల ప్రకారం హైదరాబాద్ లో జరగనున్న నియామక ఉత్తర్వులు పంపిణీ కార్యక్రమానికి జిల్లాకు చెందిన గ్రామ పాలన అధికారులను సకాలంలో తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం నుండి 3 బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని,ప్రతి బస్సులో ఒక ఉపతహసిల్దార్,ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉంటారని తెలిపారు.ఈనెల5వ తేదీ ఉదయం 8.30 గంటలకు బస్సులు బయలు దేరుతాయని,గ్రామ పాలన అధికారులకు భోజన సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాజెక్టులోకి వరద ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి
## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 03** : జిల్లాలో ఎడతెరిప లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వచ్చే వరద నీటి ఇన్ ఫ్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం లోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి చేరుతున్న వరదనీటి పరిస్థితిని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎగువన ఉన్న ఎస్ ఆర్ ఎస్ పి,కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి వరద నీటి చేరిక పెరుగుతుందని,ఈ నేపథ్యంలో జిల్లాలో కురిసిన వర్షాలతో వాగులు,చెరువుల నుండి సైతం వరద నీరు ప్రాజెక్టులోకి రావడంతో ఇన్ ఫ్లో అధికంగా ఉంటుందని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని,ప్రాజెక్టు నుండి నీటి అవుట్ ఫ్లో వివరాలను ఎప్పటికప్పుడు అందించాలని తెలిపారు. లోతట్టు,వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తూ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎస్.ఐ రాజశేఖర్ దంపతులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 3** వినాయక చవితి నవరాత్రుల పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా మందమర్రి యాపల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేష్ మిత్రమండలి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హోమ కార్యక్రమాని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందమర్రి పట్టణ ఎస్.ఐ శివనీతి రాజశేఖర్, హారిక ప్రియ దంపతులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. శ్రీ గణేష్ మిత్ర మండలి సభ్యులతో కలిసి ఇతరులు గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు

## రాజన్నను దర్శించుకున్న రాజమండ్రి ఇస్కాన్ ఆలయ అధ్యక్షుడు.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ భారతదేశ ఇస్కాన్ ఆలయాల అధ్యక్షుడు మరియు రాజమండ్రి ఇస్కాన్ ఆలయ గురువు సత్య గోపీనాథ్ దాస్ వేములవాడ రాజన్న ఆలయంలో స్వామివారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కులు సమర్పించారు. అనంతరం నాగిరెడ్డి మంటపంలో వేద పండితులు మరియు అర్చకులచే ఆశీర్వచనం పొందారు.

ఆలయ పర్యవేక్షకులు జీ.శ్రీనివాస్ శర్మ, సత్య గోపీనాథ్ దాస్ కు శేష వస్త్రం సమర్పించి, లడ్డు ప్రసాదం అందజేశారు.

ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, మరియు సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్ పాల్గొన్నారు

# ఈ నెల 5 వ తేదీన జీపీఓలకు నియామకపత్రాలు జారీ - సీసీఎల్ఏ లోకేష్ కుమార్

## మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలి

## అభ్యర్థుల తరలింపునకు తగిన ఏర్పాట్లు చేయాలి

## హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా






**రాజన్న సిరిసిల్ల జిల్లా, సెప్టెంబర్ - 03 (ప్రజాబలం ప్రతినిధి)**జీపీఓ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నట్లు సీసీఎల్ఏ లోకేష్ కుమార్ వెల్లడించారు. జీపీఓ అభ్యర్థులకు నియామక పత్రాలు హైదరాబాద్ లో అందజేయనున్న సందర్భంగా చేయాల్సిన ఏర్పాట్లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు.

ఈ సందర్భంగా సీసీఎల్ఏ లోకేష్ కుమార్ మాట్లాడారు. భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీఓల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పరీక్ష నిర్వహించిందని తెలిపారు. ఇందులో భాగంగా ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఈ నెల 5 వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రుల చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు సమాచారం అందించాలని సూచించారు. వారిని హైదరాబాద్ తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఆయా జిల్లాల నుంచి ప్రత్యేక బస్ లలో వారిని నిర్ణీత సమయానికి తరలించాలని సూచించారు. వారికి కావలసిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నియామకాలకు సంబంధించిన సమాచారాన్ని ఆయా జిల్లాల్లోని మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ఎమ్మెల్యేలకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

తగిన అన్ని ఏర్పాట్లు చేయాలి

జిల్లా నుంచి జీపీఓ పరీక్ష రాసి 66 మంది ఉత్తీర్ణత సాధించారని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. అభ్యర్థులను ఈ నెల 5 వ తేదీన జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ను నోడల్ ఆఫీసర్ గా నియమించామని తెలిపారు. హైదరాబాద్ తరలివెళ్లే అభ్యర్థులకు కావల్సిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ ఏ.ఓ. రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎస్.పి రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రమ్ శేఖర్ ని సన్మానించిన ముల్కల్ల రాజేంద్రప్రసాద్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 3** :బహుజన్ సమాజ్ పార్టీ సంయుక్త సమావేశాన్ని హైదరాబాద్ లక్డికాపూల్ లో గల రాష్ట్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన ఇబ్రం శేఖర్ కి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాదాసి రవీందర్, నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్మోహన్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు రత్నాపురం రమేష్, రాష్ట్ర ఈసీ మెంబర్ జంగు బాబు పాల్గొన్నారు

# 20 వేలు రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన పంచాయతీ సెక్రటరీ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 03** : ఇందిరమ్మ ఇంటి బిల్లు కోసం లంచం తీసుకుంటూ పంచాయతీ సెక్రటరీ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. మంచిర్యాల జిల్లాలోని హాజీపూర్ మండలం కర్ణమామిడి గ్రామపంచాయతీ సెక్రటరీ పక్కల వెంకటస్వామి ఇందిరమ్మ ఇల్లు మొదటి విడత బిల్లు కోసం ఆన్ లైన్ లో ఫోటోలు నమోదు చేసేందుకు లబ్ధిదారుడి వద్ద రూపాయలు.30 వేల డిమాండ్ చేసి బుధవారం రూపాయలు.20 వేలు తీసుకున్నాడు.అక్కడే మాటువేసిన కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ, ఆదిలాబాద్ ఇన్‌చార్జి డీఎస్పీ పి విజయ్ కుమార్ పట్టుకున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడిన పంచాయతీ కార్యదర్శి అక్కల వెంకట స్వామిని గ్రామపంచాయతీ కార్యాలయానికి తీసుకు వచ్చి విచారణ జరిపి అరెస్టు చేసి కరీంనగర్ తరలిస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.గురువారం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.డీఎస్పీ వెంట ఇన్‌స్పెక్టర్లు కిరణ్,తిరుపతి , పోలీస్ కానిస్టేబుల్ ఉన్నారు

# నమో మిషన్ వందే గోమాతరం గౌరవ అధ్యక్షులుగా కరుణాకర్.






**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గోమాత రక్షణే ధ్యేయంగా, ప్రతి భారతీయునికి కర్తవ్యం గా, గోమాతలను కాపాడే రక్షకులుగా, నమో మిషన్ వందేమాతరం అనే సంస్థ నిర్వాహకులు వీరమద్వి ఆచారి ఫౌండర్ గా నిర్వహిస్తున్న ఆర్గనైజేషన్ బుధవారం రోజున ఉమ్మడి కరీంనగర్ జిల్లాకి పలువురిని నియమించింది. ఇందులో భాగంగా వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నియోజకవర్గం అధ్యక్షులు తోగరి కరుణాకర్ కు బాధ్యతలు అప్ప చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ గోమాతల రక్షణ కోసం నిరంతరం కృషి చేస్తానని, నాపై పూర్తి నమ్మకంతో ఈ గౌరవ అధ్యక్షులు బాధ్యతలు అప్పజెప్పిన వీరమద్వి ఆచారి కి, జిల్లా బాధ్యులు సలీంలకు ధన్యవాదాలు తెలిపారు

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి.

## ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరిన వినయ్ కుమార్.



**ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక నిమజ్జనం ను ఘనంగా నిర్వహించుకునేందుకు తగిన ఏర్పాటు చేయాలని మండలంలోని అధికారులను కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, మానకొండూరు నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో గణేష్ నవరాత్రులు పూజించి గంగమ్మ ఒడిలో వేసేందుకు చెరువులలో, కుంటలలో, వాగులలో నిమజ్జనం చేసేందుకు వస్తారు కావున చెరువుల వద్ద లైటింగ్, ఇతరాత్ర జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు. భక్తులు కూడా భక్తిశ్రద్ధలతో వెళ్లి వినాయక నిమజ్జనం చేయాలని రోడ్లపై వచ్చేటప్పుడు విగ్రహాలను జాగ్రత్తగా కరెంటు తీగలు చూసుకుంటూ పలు జాగ్రత్తలు పాటిస్తూ అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# బతుకమ్మ తెప్పెల నిర్మాణానికి భూమి పూజ.



**రుద్రంగి, ( ప్రజాబలం ),** బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి బతుకమ్మ తెప్పెల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు మంజూరు కాగా, రామకృష్ణాపూర్ పల్లె, అచ్చయ్య కుంట, ఎల్లయ్య కుంట వద్ద నిర్మించే బతుకమ్మ తేప్పేలకు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు మహిళల కోరిక మేరకు బతుకమ్మ తెప్పెల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, ప్రాంతీయ సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, మహిళల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రత్యేకగా నిలిచే బతుకమ్మ పండుగను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు ఈ తెప్పలు ఉపయోగపడతాయని అన్నారు. అలాగే రెండు రోజులలో వినాయక నిమజ్జనం జరగనున్నదున ప్రజలు భక్తి భావంతో, సామరస్యంగా, నిమజ్జనం జరుపుకోవాలని, ప్రభుత్వం మరియు అధికారుల సూచనలు పాటించాలని అన్నారు. నిమజ్జనానికి క్రేన్ వాహనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంలో లో వోల్టేజ్ సమస్యను దృష్టిలో ఉంచుకొని 47 కోట్ల రూపాయలతో 132/33 కెవి సబ్ స్టేషన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాను అన్నారు. రానున్న రోజుల్లో రుద్రంగి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# పల్లె దవాఖాన, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన వైద్యాధికారులు.



**ఇల్లంతకుంట, ( ప్రజాబలం ),** బుధవారం రోజున ఇల్లంతకుంట మండలంలోని కందికట్కూరు మరియు రహీంఖాన్ పేట పల్లె దవాఖాన / ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ జిల్లా ఇమ్యునైజేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్ మరియు జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేసి అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా బుధవారం రోజున ఇచ్చే ఇమేజేషన్ సెషన్, చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలకు ఇచ్చే టీకాలను పరిశీలన చేసి, వ్యాక్సిన్ ఇచ్చిన తర్వాత తప్పనిసరిగా రెండు గంటల వరకు వైద్య సిబ్బంది అబ్జర్వేషన్లో ఉండాలని వైద్యాధికారులు తెలిపారు. అలాగే ఎన్సిడి ప్రోగ్రాం ఆఫీసర్ మాట్లాడుతూ కొత్తగా ప్రారంభించిన ఎన్సీడీ స్క్రీనింగ్ ప్రజలందరూ సహకరించి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి నెల బిపి, షుగర్ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా పల్లె దవఖాన పరిధిలో ఉన్న వైద్య సిబ్బందితో పరీక్షలు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె దావకంలో అందించే 12 రకాల హెల్త్ సర్వీస్ ప్యాకేజీలను మరియు పాయింట్ ఆఫ్ కేర్ కింద 14 రకాల రక్త, మూత్ర పరీక్షలకు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు అరికట్టడంలో భాగంగా జిల్లా పాలనాధికారి మరియు జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ప్రతి పల్లె దావకాన మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వ ఉండకుండా ప్రతి మంగళవారం మరియు శుక్రవారం నాడు డ్రై డే కార్యక్రమం లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది, పరిశుభ్రత ఆరోగ్యానికి ఆయుధం అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎమినేషన్ వైద్యాధికారి డాక్టర్ సంపత్ కుమార్, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, ఏఎన్ఎంఎస్,ఆశాలు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com